

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 18 అక్టోబర్ 2025



ఆమె రూటే సపరేటు

# డబ్బులిస్తే... డీకేటీ అయినా... సెటిల్మెంట్ అయినా మార్చేస్తా...



ఎవరు ఎంత ఎక్కువ ఇస్తే వారి పైన ఆన్‌లైన్‌లో మార్చేస్తా

రూ.10లక్షలు లంచం తీసుకొని ఆన్‌లైన్‌లో రికార్డు మార్చిన బిఎన్.కండ్రిగ తహసీల్దార్

ఈమె ఎక్కడ పని చేసిన అడ్డగోలుగా ఆన్‌లైన్‌లో రికార్డులు మార్చేస్తుంది

బిఎన్ కండ్రిగ, మేజర్‌న్యూస్: శుక్రవారం బుచ్చినాయుడు కండ్రిక మండలంలోని పల్లమాల రెవెన్యూలో సర్వేనెంబర్79లో మూడు 5 ఎకరాల భూమిని ఎన్నో ఏండ్లుగా గొడవలు పడుతున్న కోర్టులో కేసులు నడుస్తున్న గత నాలుగు రోజులక్రితం ఆన్‌లైన్‌లో పేరు మార్చేసింది. వదప్ప గారి అనసూయమ్మ పేరు మీద ఈనెల 8వ వరకు ఆన్‌లైన్‌లో వన్‌బి వచ్చింది. ప్రస్తుతం బి.రవీంద్రనాయుడు పేరు మీద తహసీల్దార్ ఈ 5 ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లో మార్చడంతో బాధితులు శుక్రవారం ఆన్‌లైన్‌లో కార్యాలయం లో ఆన్‌లైన్‌లో

మిగతా 2లో

ఎవరు ముడుపులు ఎక్కువ అందిస్తే వారిపైన వేరొకరి భూమిని ఎంచక్కా ఆన్‌లైన్‌లో మార్చేస్తుంది. ఈమె ఇక్కడే కాదండోయ్.. ఎక్కడ పని చేసిన అక్కడ వివాదాస్పద భూములు కాసులు తీసుకొని మార్చేస్తుంది. కోర్టు కేసు భూమైన సరే... కొట్లాడు కుంటున్న భూమైన సరే.. ఆమెకు ముడుపుల ముడితే చాలు... ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్‌లో పేర్లు మార్చేస్తుందట.. ఇది బుచ్చినాయుడు కండ్రిక మండల తహసీల్దార్ పరిస్థితి.




వన్‌బిలో అనసూయమ్మ పేరు దృశ్యం

## భూముల కొనుగోళ్ళకంటే...

# బంగారం కొనుగోళ్ళే బెస్ట్..!

లక్ష దాటిన సవరం బంగారం ధర

ఇంకా పెరిగే అవశాశం ఉందంటున్న వ్యాపారుస్తులు

బంగారం బిస్కెట్ల కొనుగోళ్ళపై ఆసక్తిచూపుతున్న ఇన్వెస్టర్లు

భూముల కొనుగోళ్ళకంటే బంగారం కొనుగోళ్ళ బెస్ట్ అంటున్న ఇన్వెస్టర్లు

బ్యాంకులో డిపాజిట్లు తీసి బంగారం కొనుగోళ్ళు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో బంగారం, వెండి ధరలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. దీంతో బంగారం, వెండిబిస్కెట్ల కొనుగోళ్ళపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారు. అదేవిధంగా బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేందుకు ఇన్వెస్టర్లు వెనకంజ వేస్తున్నారు. బ్యాంకుల్లో డిపాజిట్ల సైతం తీసి వాటిని కొనుగోలు చేస్తూ రేట్లుపెరిగిన వెంటనే మళ్ళీ వాటిని అమ్ముతూ లాభాలు గడించే పనిలో ఇన్వెస్టర్లు ఉన్నారు. గతంలో భూములపై రియల్టర్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపేవారు. కానీ ప్రస్తుతం ఆ వైపు రియల్ టర్లు దృష్టి సారించడం ఎక్కువ శాతం మంది మానేసి బంగారం, వెండి కొనుగొళ్ళ వైపు పరుగులు తీస్తున్నారనే చెప్పవచ్చు. ప్రస్తుతం నేడు ఉన్న బంగారం ధరలు రేపటికి తారా జువ్వలా మారిపోతుండటంతో బంగారం, వెండిని ఇన్వెస్టర్ల తో పాటు మధ్యతరగతి ప్రజలు కూడా కొనుగోలు చేస్తున్నారు. మరికొంత మంది బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో ఉన్న నగదునుతీసి వాటిని కొనుగోలు చేసేందుకు ముందు కొస్తున్నారు. దీంతో బ్యాంకుల్లో డిపాజిట్ల చేసేవారి సంఖ్య నానాటికి తగ్గుతుంది. ప్రస్తుతం వందగ్రాముల గోల్డు బిస్కెట్ ధర రూ.12,40,000లు

మిగతా 2లో




## శెట్టిపల్లి లేఅవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శెట్టిపల్లి లేఅవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబందిత అధికారులతో కలిసి కల్లెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కల్లెక్టరేట్‌లలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు సంబందిత అధికారులు,



ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో, త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా యంత్రాంగం సిద్దం అవుతున్నదని, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవికుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, ఎస్.ఈ కృష్ణారెడ్డి, తిరుపతిఅర్బన్ తహసీల్దార్ సురేష్, ఏఈసిఓఎంసంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలికా సంరక్షణ బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** సమాజంలో బాలికలు పెడదారిన వెళ్లకుండా... అవగాహన



కల్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాల్సి ఉందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శోభారాణి దిశా నిర్దేశం చేశారు. మండలంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం "బాలికగా నాతోనే మార్పు కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మీరందరికి ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అలాగే ప్రస్తుత సమాజంలో బాలికల వస్త్రధారణ, మొబైల్ సర్వీసులు అందుబాటులో ఉండడంతో కొంచెం టెక్నాలజీ పరంగా బాలికలు ముందడుగు వేస్తున్నారన్నారు. టెక్నాలజీ పరంగా ముందడుగు వేసే భాగంలో కొంచెం సాంప్రదాయపద్ధంగా ఆలోచించి వస్త్రధారణ చేపడితే బాగుంటుందన్నారు. ఉమెన్స్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి షఫీషా మాట్లాడుతూ బాలికలు వెళదారిన వెళ్లకుండా సంరక్షణగా కీలక పాత్ర తల్లిదండ్రులు అన్నారు. ఎంఈఓ సబర్మతి మాట్లాడుతూ ఆడది నేడు కూడా అబల గానే బ్రతుకుతుందన్నారు. సమాజంలో ప్రతి రంగంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్న ఆడ, మగ వ్యవహారంలో మాత్రం అబలగానే సమాజం గుర్తిస్తుందని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వనజ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళావతి, ఏపిఎం రోజా, పలువురు ఉపాధ్యాయులు, మహిళా నేతలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విజ్ఞానవంతుల సేవలు సమాజాభివృద్ధికి తోడ్పడాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విజ్ఞానవంతుల సేవలు సమాజాభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం ఉందని ఎంపీడీఓ పురుషోత్తం స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పదవీవిరమణ కార్యక్రమం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి విజ్ఞానవంతు



లైన వారి సేవలు చాలా అవసరమని పదవీ విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమంలో అధికారులు, సహచరులు ఆయన సేవలను కొనియాడుతూ, విద్యా రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తమ విద్యార్థుల ప్రేమ, సహచరుల మద్దతు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఏఎంసి చైర్మన్

**సూళూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే సహాయ సహకారాలతో సూళ్లూరుపేట ఎఎంసి




మార్కెటింగ్ చైర్మెన్ ఆకుతోట రమేష్ శుక్రవారం కలెక్టర్‌ను కలిసి దొరవారిసత్రం మండలం యోకొల్లు పంచాయితి రెవిన్యూ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 61బి1లోలో 11 సెంట్లు 61-2లో 2.89 సెంట్లు మొత్తం 3ఎకరాల భూమిని రైతు సేవా సహకార బ్యాంక్ కు కేటాయించి రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కి అర్జీ అందించారు. రైతులు వ్యవసాయ సీజన్‌లో పండించే ధాన్యాన్ని నిలువ చేసుకునేందు అక్కడ గోడౌన్ నిర్మాణానికి, రైతులు పండించిన దాన్యాన్ని ఎండ బెట్టుకునేందుకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని మంజూరు చేయాలని కోరారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని హర్షం వ్యక్తం చేశారు. స్థల సేకరణకు సంబందించి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కూడా కలెక్టర్ దృష్టిలో ఉంచారన్నారు. దొరవారి సత్రంలో గోడౌన్ నిర్మించి రైతులకు అందించాలన్నదే ఎమ్మెల్యే లక్ష్యమన్నారు.

## డబ్బులిస్తే డీకేటీ అయినా.. సెటిల్మెంట్ అయిన మార్చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

సాక్షిగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకోబోయారు. వీఆర్వోలు ఆర్ఐలు అతనిని కాపాడడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

ఆ **భూమికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి...** కె.వెంకటస్వామి నాయుడు నుంచి కె.పచ్చమ్మ మా భూమిని కొన్నది. ఆమె దగ్గర నుంచి బూదురు గోవిందమ్మా కొన్నది ఆమె దగ్గర నుంచి వదప్పగారి అనసూయమ్మ కొన్నది గత నాలుగు రోజులు క్రితం



రవీంద్ర బాబు మీదకు మారిన వన్‌బీ

రవీంద్ర బాబు మీద మర్చి నారు సర్వే నెంబర్ 79/3 పల్లమాల రెవిన్యూ 5ఎకరాలు ఈ విషయంపై అనసూయమ్మ కుమారుడు పాండు తాసిల్దార్ కార్యాలయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోబోయాడు తహసీల్దార్, రవీంద్ర బాబు దగ్గర తొమ్మిది లక్షలు రూపాయలు లంచం తీసుకుని ఆఫీసు ఖర్చులకు గాను మరో ఒకటిన్నర లక్ష తీసుకొని ఆన్‌లైన్‌లో పేర్లు మార్చేసిందని సమాచారం.

## భూముల కొనుగోళ్లకంటే... బంగారం కొనుగోళ్లే బెస్ట్..!

(మొదటి పేజీ తరువాయి)

పలుకుతుంది. అదేవిధంగా కేజీ వెండి 1,57,000 ఉంది. రానున్న రోజుల్లో ఈధరలు మరిం తగా పెరిగే అవకాశాలున్నాయన్న వార్తలతో అన్నివర్గాల ప్రజలు వాటిని కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. కాగా సవరం బంగారం జీఎస్టీ,సిఎస్టీ తరుగుతో కలిపి లక్షరూపాయలు పైగానే పలుకుతుండం తో సామాన్య ప్రజలు బంగారం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు ఇదిలా ఉండగా బంగారం బిస్కెట్లు కొనుగోళ్ళపై ఉన్న ఆసక్తి బంగారు ఆభరణాలపై ఇన్వెస్టర్లు చూపడం లేదు. బంగారం, వెండి బిస్కెట్ల ధరలు పెరిగిన వెంటనే వాటిని తిరిగి అమ్మేసుకునే పనిలో కూడా ఎక్కువ శాతం మంది ఉన్నారు. అందులో భాగంగానే ఆభరణాలపై మక్కువ చూపడం లేదు. కాగా కొనుగోలు దారులు లేక బంగారం, వెండి షాపులు వెలవెల బోతున్నాయని చెప్పవచ్చు గతంలో రియల్ ఎస్టేట్ రంగంపై దృష్టి సారించేవారు. రియల్ ఎస్టేట్ పై పెట్టుబడులు పెడితే వెంట వెంటనే ఆదాయ మార్గాలు వచ్చేవి. కానీ బంగారం, వెండి ధరలు రోజురోజుకూ తారాస్థాయికి వెళ్తుండటంతో ఆవైపుగా కొంతమంది కొనుగోలు చేస్తూ లాభాలను ఆర్జిస్తున్నారు. ఈవ్యాపారం లాభసాటిగా ఉండటంతో కోట్లరూపాయల్లో కొంతమంది సిండికేట్ గా మారి పెట్టుబడులు పెడుతున్నట్లు వ్యాపారవర్గాల ద్వారా సమాచారం. మొత్తం మీద బంగారం, వెండి ధరలు పైపైకి పోతుండటంతో కొంతమంది మాత్రం రెట్టింపు ఉత్సాహంతో బిస్కెట్లు కొనుగోలు చేస్తుండగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆభరణాలు కొనుగోలుచేసేందుకు పూర్తిస్థాయిలో వెనకంజ వేస్తున్నారు.

## అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్‌ఏ జాబితా ఇవ్వండి

### నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్. మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను త్వరగా అందజేయాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు.



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను వీలైనంత త్వరగా అందజేయాలని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాను 2025 జాబితతో మ్యాపింగ్ చేయగానే 10.7 శాతం ఓటర్లను గుర్తించామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సంబరాలు జయప్రదం చేయండి

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** ఎర్రావారిపాలెం మండలం, బోడెవాండ్ల పల్లి పంచాయతీ పెట్రోల్ బంకు దగ్గర దీపావళి పండుగా సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దళిత డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 18, 19 తేదీన సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని డప్పు కళాకారులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీనివాసులు, మండల కార్యదర్శి పాటూరు రెడ్డప్ప తెలియజేశారు. అలాగే మండల పరిధిలోని వివిధ స్థాయిలలో ఉన్న మండల స్థాయి అధికారులు, ప్రముఖ నాయకులందరూ పాల్గొంటారని తెలిపారు. డప్పు కళాకారులు తమ తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాబోయే ప్రభుత్వ పథకాల ప్రచార బృందాలలలో నైపుణ్యం కలిగిన కళాకారులు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కావున ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## యువతారంగమా? లేక వివేక్ తరంగమా

### వర్సిటీకి సంబంధం లేని వ్యక్తులకు కమిటీలో స్థానం
### కో-ఆర్డినేటర్ పదవిని రెగ్యులర్ ఉద్యోగికి కేటాయించాలి
### ఎస్ఎఫ్ఐ డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూ నిర్వహిస్తున్నది యువ తరంగమ లేక వివేక్ తరంగమా.. అని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నేతలు ప్రశ్నించారు. యూనివర్సిటీకి ఎటువంటి సంబంధం లేని వారిని జరిగే కార్యక్రమాల కమిటీలలో నియమించడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్వీయూ డైరెక్టరేట్ అఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ పదవిని రెగ్యులర్ ఉద్యోగికి కేటాయించాలని ఎస్ఎఫ్ఐ వర్సిటీ కార్యదర్శి వినోద్, రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రిజిస్టర్ మాదాల భూపతి నాయుడును కలసి వినతి పత్రం అందజేశారు. డైరెక్టరేట్ అఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ కో-ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న తాత్కాలిక ఉద్యోగి వివేక్ చౌదరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం కో-ఆర్డినేటర్‌గా నియమితులైన వివేక్ చౌదరి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. యూనివర్సిటీ అధికార కార్యక్రమాలలో అధికారపార్టీ రంగులు వేశారని ఆరోపించారు. యువతరంగ్‌లో నిర్వహించే కమిటీల్లో యూనివర్సిటీలో చదివే ఆర్ట్స్, సైన్స్, కామర్స్, పరిశోధక విద్యార్థులకు అవకాశం లేకుండా చేశారని, కేవలం ఆయన తన వ్యక్తిగత అనుచరులకు బాధ్యతలు అప్పగించి వర్సిటీని రోడ్డుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం శ్రీనివాస ఆడిటోరియంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బివి.మురళీధర్ అనుమతితో నృత్యం ప్రదర్శిస్తున్న పొలిటికల్ సైన్స్ విద్యార్థులను మధ్యలోనే ఆపించి వారిని అవమానించారని, అక్కడే ఉన్న ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశ్నించడంతో వారితో వాగ్వాదానికి దిగారన్నారు. మధ్యాహ్నం మిగిలిన బిర్యానీని అదే రోజు రాత్రి పూట విద్యార్థులకు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఆయన చేసిన ప్రోగ్రాంలు, పెట్టిన బిల్లులపై విచారణ జరిపించాలని, ఖర్చులకు సంబంధించి అన్ని వివరాలు యూనివర్సిటీ వెబ్సైట్లో పొందుపరచాలని కోరారు. కో ఆర్డినేటర్ పదవి నుంచి ఆయనను తప్పించి రెగ్యులర్ ఉద్యోగికి ఆ పదవి కేటాయించాలన్నారు. లేనిచో ఈ విషయంపై ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళ్తామని తేల్చి చెప్పారు. వినతి ఇచ్చిన వారిలో ఎఫ్ఎఫ్ఐ ఆఫీస్ బేరర్స్ వాసు, షేక్‌శా, తిప్పేసామీ, ధను, విజయ్ ఉన్నారు.



## విద్యానగర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని మేదరమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మకోరేటా బెంగుళూరు కంపనీ వారు బి.టెక్ ఆఖరి సంవత్సరం చదువుచున్న ఎలక్ట్రికల్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు కంపనీ ప్రతినిధి కౌశిక్ కళాశాలకు విచ్చేశారు.మొత్తం 120 మంది విద్యార్థులు ఈ ప్రాంగణ ఎంపకలలో పాల్గొనగా ఆన్లైన్ ఎక్సమర్ 17 షార్టలిస్ట్ విద్యార్థులకు టెక్నికల్ ఇంటర్వ్యూ ఆన్‌లైన్‌లో నిర్వహించగా వారిలో 8మంది విద్యార్థులు ఫైనల్‌గా ఎంపికయ్యారు .ప్రాంగణ ఎంపికయిన విద్యార్థులకు సావత్సారక వేతనం 3లక్షలు చెల్లిస్తారని కళాశాల డైరక్టర్ డా. వి.విజయ కుమార్ రెడ్డి తెలియజేస్తూ, ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి డా.ఎస్. కిసొందర్, ఆచార్యులు పాల్గొన్నారు.




## శని త్రయోదశి ప్రదోష పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న ఛాయామార్తాండ శనీశ్వరాలయంలో శనివారం శని త్రయోదశి సాయంత్రం నాలుగు గంటలకు ఆరంభమవుతుందని ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి తైలాభిషేకం శివునికి ప్రదోష పూజలు శాంతిహెూమాలు అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యంశర్మ శాస్త్రుత్తంగా శనినివారణ, శాంతి హెూమం, గణపతి హెూమం, నవగ్రహ శాంతి నివారణ హెూమం చేస్తామన్నారు.శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్థాష్టమ శని, ఏనాటి శని, శాంతి హెూమం, నవగ్రహ దోష నివారణ హెూమం, గణపతి హెూమం, చండీ హెూమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు.



## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు రావాలి - డిఇఓ

**గూడూరు, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని జిల్లా విద్యా శాఖాధికారి వెవిన్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల డీఈఓ తనిఖీ చేశారు. కెవిన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. డీఈఓ 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి పబ్లిక్ ఎగ్జామ్స్ మీద దిశా నిర్దేశం చేశారు. పాఠశాల ఉపాధ్యా యులకు తగు సూచనలు ఇచ్చి పదో తరగతి పరీక్ష ఫలితాలు 100 శాతం వచ్చేలా చేయాలని తెలియజేశారు. మధ్యాహ్నం భోజనంను పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్రబాబు ఎంఈఓ1 కాంచన ఎంఈఓ 2, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంబి.భారతి, బోధనా, బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

## గవాయిపై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ప్రదర్శన

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో చిట్టమూరు మండల ఇంచార్జ్ కంటేపల్లి మస్తానయ్య ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ సిజెఐపై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై దాడి అన్నారు. న్యాయమూర్తి దళితుడైనందువల్లే దాడులు జరిగాయన్న పలువురు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టి రిటైర్డ్ జడ్జి చేత విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్ఐ మధులతకు వినతిపత్రం సమర్పించారు.ప్రజలు, ప్రజాతంత్ర, లౌకికవాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరవాక గ్రామఅధ్యక్షుడు మహేష్, జంగాలపల్లి కస్తూరయ్య, బాలకృష్ణయ్య, మణికంఠ, రామకృష్ణయ్య, పరశురామయ్య, మస్తానయ్య, పాల్గొన్నారు.



## ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేస్తే ఉపేక్షిస్తారా!

**గూడూరు, మేజర్‌న్యూస్:** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేస్తే నిందితుడిపై ఇప్పటికీ చర్యలు తీసుకోకుండా ఉపేక్షించడం జాతికే సిగ్గు చేటని ఎంఆర్పిఎస్ జిల్లా ప్రతినిధి సిసింద్రీ మాదిగ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇంచార్జ్ వర్ల దేవదాసు మాదిగ, టౌన్ అధ్యక్షుడు రుద్రాక్షల సాయినాథ్ గూడూరు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మునగపాటి కిరణ్ కుమార్ మాదిగ గూడూరు పట్టణ నాయకులు నవీన్ సాయి పెంచలయ్య గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష





**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం పారిశ్రామికీకంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఉన్నతాధికారులు సంపూర్ణ సహాయ సహకారాలు అందివ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ని కార్యాలయం నందు కలసి నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కోట మండలం వెంకన్నపాలెం గ్రామంలో గర్భకండ్రిగ భూసమస్యలను పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో పలు పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు కేటాయించి నియోజక వర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పి సుబ్బారాయుడుని ఆయన కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలసి నియోజకవర్గంలోని శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి కనబరిచాలని కోరారు. నియోజక వర్గం పారిశ్రామికంగా దూసుకు పోతున్న సమయంలో అసాంఘిక శక్తులను కట్టడి చేయాలని కోరారు. దొంగతనాలు, సైన్ స్నాచింగ్, డ్రగ్స్, రౌడీయిజంను అరికట్టెల చర్యలు చేపట్టాలన్నారు. ఎంఎల్ఏ విజ్ఞప్తిపై జిల్లా ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## అంగన్‌వాడి కేంద్రంలో పరిశుభ్రత దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘం పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్‌డే నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుడూరు ప్రాజెక్ట్ సీడీపీఓ షేక్ మెహబూబి మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాల్లోనే ఆరోగ్యకరమైన జీవితం సాగించవచ్చని అన్నారు. సూపర్వైజర్ కె.సుజన మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థుల్లో 1వ, 2వ, 3వ, 4వ, 5వ బహుమతులను టాటా ట్రస్టు ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్టు ప్రతినిధి జి పద్మశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి సుమతి, ఉపాధ్యాయులు పి రాజగోపాల్, ఎన్ లక్ష్మీ ప్రసన్న, ఎం సునంద, ఎం గీతాంజలి మరియు అంగన్వాడి కార్యకర్త పి రేవతి పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనే కోటి సంతకాలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెలబల్లిరెట్టపల్లి గ్రామంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల ఉద్యమం నిర్వహించారు. శుక్రవారం రెట్టపల్లి గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఎంఎల్సి మేరుగ మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందివ్వాల్సిన విద్య వైద్యం కూడ అందని విధంగా మారుస్తున్నారని విమర్శించారు. వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంతకాలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కన్వీనర్ మధు సూదన్‌రెడ్డి, నందవరం సుబ్బారావు, యల్లా శ్రీనివాసులు రెడ్డి, రవీంద్రారెడ్డి, ఓడూరు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## కోదండరామస్వామి ఆలయ భూముల వేలం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** కోదండ రామస్వామి దేవస్థానం భూముల వేలం నిర్వహించారు. శుక్రవారం తమ్మినపట్నం గ్రామంలో కోదండ రామస్వామి దేవస్థానం, అనుబంధఆలయం వీరాంజనేయస్వామి దేవస్థానంకి చెందిన భూముల వేలం నిర్వహించారు. ఆలయ హుండీ లెక్కించగా ఆదాయం రూ.27,070 వచ్చాయని ఇన్స్పెక్టర్ సుధీర్ తెలిపారు. అదేవిధంగా దేవస్థానంనకు సంబంధించి ప్రొవిజన్లు, పూలు, విద్యుత్ వస్తువులు, ప్లంబింగ్ వస్తువులను టెండర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖకు సంబంధించి కార్యనిర్వహనాధికారి వి.గిరికృష్ణ, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోట సతీష్‌యాదవ్, ధర్మకర్తలు సుబ్రహ్మణ్యం, రామయ్య, పోలయ్య, రామోజీ, వీఆర్ఓ బాలాజీ, గ్రామపెద్దలు పాల్గొనారు.




## రైతుల పక్షపాతి నారా చంద్రబాబు నాయుడు

**వాకాడు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతని టిడిపి సీనియర్ నాయకుడు కొండారెడ్డి నంద గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం వాకాడు రైతు కేంద్రాలలో ఏవో దీప ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన రైతులకు యూరియా కార్డులు పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ఈ యూరియా కార్డుల ద్వారా అర్హుడుగా ఉన్న ప్రతి రైతుకు మూడు విడతల దశలవారీగా యూరియా పంపిణీ కార్యక్రమం అందరికీ న్యాయం జరిగేలా చేశారన్నారు. యూరియాకార్డ్ ద్వారా సొసైటీలో గాని, రైతు కేంద్రాల్లో గాని, డీలర్ ద్వారా గాని యూరియా తీసుకోవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. చెప్పిన విధంగా సంవత్సరంలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామలింగారెడ్డి, కృష్ణారెడ్డి, గ్రామ సహాయకులు దినేష్ దినేష్, వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.



# ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం

**- శ్రీలంక కాలనీలో ఎమ్మెల్యే గురజాల పర్యటన**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సమస్యలను ఆలకించడమే కాకుండా అక్కడికక్కడే పరిష్కరించి ప్రత్యేకత చాటుకున్నారు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. శుక్రవారం నగర పాలక పరిధి లోని 15వ డివిజన్ పరిధిలోని శ్రీలంక కాలనీలో ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న కాలువ సమస్యను అక్కడికక్కడే చర్చించి పరిష్కరించారు. గ్రామ మధ్యలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు వెళ్లడానికి దారి లేక ఇళ్ల మధ్య నిలిచి పోతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు సమస్యను వివరించగా.. ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి పరిశీలించారు. నీరు వెళ్లేందుకు అవసరమైన కాలువ తవ్వడానికి వీలుగా దిగువనున్న భూమి యజమానితో అక్కడకక్కడే మాట్లాడారు. నీరు



నిలవడం వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని సదరు భూమి యజమానితో చర్చించి కాలువ తీయడానికి ఒప్పించారు. దీంతో అప్పటికప్పుడే కాలువ తీయడానికి సంబంధిత భూ యజమాని ద్వారానే భూమి పూజ చేయించడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీలో పర్యటించి, స్థానిక మహిళలతో మాట్లాడి తెలుసుకున్నారు. 1991లో శ్రీలంక నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డామని ఏలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని కాలనీవాసులు వివరించారు. స్థల సమస్యను పరిష్కరిస్తే శ్రీలంక, బర్మా రిపట్రైయేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా నిధులు మంజూరు అవుతాయని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి అక్కడికక్కడే ఆర్డీఓ, కమిషనర్‌తో చర్చించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న భూమిని సిద్ధం చేసి అప్పగించాలన్నారు. అంగన్వాడీ భవనం, కమ్యూనిటీ హాల్, తాగునీటి ట్యాంకు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. శ్మశాన వాటికకు సంబంధించిన సమస్యను పరిష్క రించాలన్నారు. అర్హులైన వారికి ఇంటి స్థలాలు, పక్కాఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఆర్డీవో శ్రీనివాసులు, ఎంహెచ్వో డా.పి. లోకేష్, తహశీల్దారు కులశేఖర్, తెదేపా తెదేపా నాయకులు ఈశ్వరరావు, నీరజాక్షుల నాయుడు, వెంకటేష్ యాదవ్, రాము, నరేష్, పచ్చప్ప, వరలక్ష్మి, ఆనంద్, ఇందిర, చిట్టిబాబు, బాబు, ఆర్.రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**- జయప్రదం చేయాలని కమిటీ సభ్యుల ఆహ్వానం**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 24వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12గం.లకు పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు నాయకులు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పై సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ప్రాముఖ్యమున్న గంగమ్మ ఆలయం యొక్క కమిటీ ఏర్పాటు అధికారికంగా 24న ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం ప్రసాదవితరణ చేపట్టనున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అయిన శ్రీధర్ మాట్లాడుతూ తమ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది గంగమ్మ జాతరను ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించామన్నారు. ఆ అమ్మవారి చల్లని చూపుతో నేడు విరివిగా వర్షాలు కురవడంతో పాటు చెరువులన్నీ కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ భక్తులు మరియు ప్రజల మనోభావాలకు అనుగుణంగా తమ కమిటీ పని చేస్తుందని కాబట్టి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బ్రహ్మయ్య, బిఆర్సి కుమార్, మదన్,మాబాషా, చిన్ని, లోకేష్ విజయ శేఖర్, మురళి, అదెప్ప, ఈశ్వర్ ప్రసాద్, రాజేష్, ఆనందతీర్థ రావ్ తదితరులున్నారు.



# ఉత్సాహంగా యువతరంగ్ వేడుకలు




-కళా ప్రదర్శనలతో సందడి చేసిన విద్యార్థులు
-హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు
-వర్సిటీ ఆతిథ్యం పట్ల విద్యార్థులు సంతృప్తి
-మంత్రి మండపల్లి చే విజేతలకు బహుమతులు ప్రధానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీయూ స్టూడెంట్ అండ్ వెల్ఫేర్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువతరంగ్ వేడుకలు జోరుగా హుషారుగా సాగాయి. ఇందులో భాగంగా రెండవ రోజు శుక్రవారం జరిగిన యువతరంగ్ వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎస్వీయూలో పండగ వాతావరణం నెలకొంది. శ్రీనివాస్ ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో యూనివర్సిటీలోని విద్యార్థులు, అనుబంధ కాలేజీలు, నగరంలోని విద్యా సంస్థల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువతరంగ్ – 2025తో ఎస్వీ యూనివర్సిటీలో సాంస్కృతిక శోభ వెల్లి విరిసింది. ఈ కార్యక్రమాలను స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బివి మురళీధర్, కల్చర్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రంజిత్ కుమార్, స్వరూప్, డాక్టర్ ఉదయ్, రాజశేఖర్, ప్రసన్న, న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు.

**కళా ప్రదర్శనలతో సందడి చేసిన విద్యార్థులు**

సాంస్కృతిక పోటీలలో భాగంగా యూనివర్సిటీ లో విద్యార్థులు కళా ప్రదర్శనలతో సందడి చేశారు. ఆడిటోరియంలో చేపట్టిన సాంస్కృతిక పోటీలలో ఇండియన్ గ్రూప్ సాంగ్, వెస్టర్న్ గ్రూప్ సాంగ్, వెస్టర్న్ సోలో ఇన్స్ట్రుమెంటల్, ఇండియన్ క్లాసికల్ డాన్స్, ఫోక్ డాన్స్, ట్రైబల్ డాన్స్ తోపాటు వక్తృత్వం, చర్చాగోష్టి, స్పాట్ పెయింటింగ్, కార్టునింగ్ వంటి పోటీలు నిర్వహించారు.

**హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

యువతరంగ్ వేడుకలలో భాగంగా నేడు చేపట్టిన కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని హోరెత్తించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలలకు చెందిన కళాకారులు వారికి కేటాయించిన వేదికలపై తమ కలలను ప్రదర్శించి మైమరిపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా యువతరంగ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభలను చాటారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కళాకారుల ప్రతిభను న్యాయ నిర్ణయితలు నిశితంగా పరీక్షించారు.

**వర్సిటీ ఆతిథ్యం అదరహో..**

యూనివర్సిటీలో నిర్వహిస్తున్న యువతరంగ్ -2025 కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు వర్సిటీ ఆదిత్యం పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితో పాటు అధ్యాపకులు న్యాయ నిర్ణేతలకు గొప్ప ఆతిథ్యాన్ని కల్పించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు వసతి, భోజన, వైద్య, రవాణా సదుపాయాలు కల్పించారు. నోరూరించే వంటకాలను ప్రత్యేకంగా వండించి వడ్డించారు. విద్యార్థులకు అందించిన ఆతిథ్యం పట్ల ప్రశంసలు అధికారులు అందుకున్నారు.

**మంత్రి మండపల్లి చే విజేతలకు బహుమతులు ప్రధానం**

ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువతరంగ్ శనివారం మూడవరోజు కార్యక్రమానికి రాష్ట్ర యువజన క్రీడ రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వీరితో పాటు తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కంచర్ల శ్రీకాంత్ గౌరవ అతిథిగా ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ విజయభాస్కరరావు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎస్వీయూ




రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాదాల భూపతి నాయుడు పాల్గొని యువతరంగ్ సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులతో సత్కరిస్తారు.

**నేడు యువతరంగ్ పోటీలు**

యూనివర్సిటీలో శనివారం జరిగే యువతరంగ్ లో కళాకారులు, విద్యార్థులు పాల్గొని మిమిక్రీ, మైమ్, స్కిట్, ఏకాంకిక, ఫోక్ ఆర్కెస్ట్రా, క్రియేటివ్ కొరియోగ్రఫీ, క్విజ్, క్లే మోడలింగ్, రంగోలీ వంటి పోటీలు నిర్వహిస్తారు.

**నేడు ఎస్వీయూ యధావిధిగా కొనసాగింపు**

ఎస్వీయూలో ప్రతి మూడవ శనివారం క్రమం తప్పకుండా స్వచ్ఛంద కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అయితే వర్సిటీలో యువతరంగ్ నిరసిస్తున్న నేపథ్యంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు యధావిధిగా కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు రిజిస్టర్ భూపతి నాయుడు అన్ని విభాగాలకు అధికారకంగా ఉత్తర్వులు జారీ చేశారు.











# ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించండి

**- ఎంపీ, ఎమ్మెల్యే దగ్గుమళ్ళ ప్రసాదరావు, గురుజాల**




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలనీ.., వారికి సంబంధించిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార మార్గాన్ని చూపాలనీ జిల్లా యంత్రాంగానికి సూచించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్. అలసత్వం వహిస్తే ఉపేక్షించేదేలేదని వారు హెచ్చరించారు. చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన డి.వి.యం.సి. సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ హాజరై.., దళితుల సమస్యలకు సంబంధించిన పలు అంశాలను సుదీర్ఘంగా లోతుగా చర్చించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ను నిక్కచ్చిగా పాటించాలని ఆదేశించారు.పల్లె ప్రాంతాలలో నివాసముండే ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు వివక్షతకు గురవుతూ.. ఇప్పటికీ అంటరాని వారిగా చూడబడుతున్నారనీ.., దళితులకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించడంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ దళిత సంఘాల నేతలు డి.వి.యం.సి.మీటింగ్లో లేవనెత్తిన అంశాలను సావధానంగా విన్న ఎంపీ , జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు.. ఇందుకు సానుకూలంగా స్పందించారు. రాజ్యాంగబద్ధంగా.., ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ.. అస్పృశ్యతకు తావు లేకుండా పాలన చేస్తున్న ఎన్డీఏ సర్కార్ హయాంలో, ఇలాంటి పోకడలు మంచిది కాదని, మరి ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో వీటిని ఉపేక్షించవద్దని,.. దళితులను అవమాన పరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని జిల్లా యంత్రాంగాన్ని హెచ్చరించారు. అదేసమయంలో బాధితులు కూడా సరైన ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించి న్యాయాన్ని పొందాలని తెలియజేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఎస్సీ, ఎస్టీలు చట్టపరంగా.., పోలీసు శాఖ, లేదా.. జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడంలో ఎక్కడ వెనకాడ వద్దంటూ హితబోధ చేశారు. ఇక పోతే సిబిల్ స్కోర్ పేరుతో దళితులకు రుణాలను మంజూరు చేయకుండా జాప్యం చేయవద్దని ఎంపీ దగ్గుమళ్ళ , ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బ్యాంకర్లను కోరారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేసి దళితులకు బాసటగా నిలవాలన్నారు. డి.వి.యం.సి. సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండా ప్రకారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, చర్చించారు. పెండింగ్లో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతేకాకుండా జరగబోయే డీ.వి.యం.సి.సమావేశం సమయానికి ఎస్సీ ఎస్టీల సమస్యలకు పరిష్కార మార్గాలని చూపి.., అందుకు సంబంధించిన డేటాను సభ మందు ఉంచేందుకు సన్నద్ధం కావాలని, ప్రతి అంశం పై అవగాహనతో ఉండాలని చెప్పారు. ప్రజా సంక్షేమం కోరి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వా ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీలకు చేరువ చేసి , ఎస్సీ ఎస్టీ సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడాలని ప్రభుత్వ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా సంక్షేమ పథకాలను ఎస్సి, ఎస్టిలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఎస్సీ కాలనీలకు సంబంధించి, స్మశాన వాటికల అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి 10 లక్షలు,జడ్పీ నిధుల నుంచి 20 లక్షల సహాయాన్ని అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్..డివిఎంసి సభ్యులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలను సందర్శించి.., సమస్యలను గుర్తించినచో తమకు నివేదికలు నాకు అందజేయాలన్నారు.కాణిపాకం ఆలయము నందు శానిటేషన్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది పై పలు ఫిర్యాదులు అందయని, విచారణ అధికారిగా చిత్తూరు ఆర్డీవో రెండు రోజులలో నివేదికలను అందజేస్తారనీ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపీ, ఎమ్మెల్యేలకు తెలియజేశారు.త్వరలో గాంధీ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ తెలియజేశారు.ఎస్సీ ,ఎస్టీ, అత్యా నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందనీ చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ ఆర్డీవో భవాని, నగిరి ఆర్డీవో అనుపమ, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగిరి డిఎస్పీలు అలాగే డివిఎంసి సభ్యులు బి మునీంద్ర నాయక్, వి రాజ్ కుమార్, టి వరలక్ష్మి, జీవి రమణ, సింహం పత్రిక, ఎం శేషాద్రి, కే శంకర్, ఎస్ మునుస్వామి, విజయ భాస్కర్ ,దామోదరం, రఘురాం, ఎస్ రవి, ఏ కుమార్, సారథి, గిరిజన సంక్షేమ అధికారి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**
**- గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు.నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాస తీరును పరిశీలించి, వారి నుంచి ప్రశ్నలు వేసి సమాచారం తెలుసుకున్నారు. అనంతరం, అధికారులు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వారు నివసిస్తున్న ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం, విద్యాబోధన అందుతుందా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. సరు కులనాణ్యతను పరిశీలించారు.ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి, భోజన నాణ్యత, తరగతుల నిర్వహణ, వంటశాల పరిశుభ్రత, హాస్టల్ శుభ్రత వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకుని, అందరికీ మెరుగైన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.అలాగే, వంటశాల, హాస్టల్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్యం, ఆహార నాణ్యత, విద్యా వాతావరణం విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురుకులం ప్రాంగణం, తరగతి గదులు, హాస్టల్ గదులు పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. వసతిగృహ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్స్ క్లీనింగ్‌పై నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వసతిగృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. పరిసరాల్లో చెత్తాచెదారం వుండటం వల్ల దోమలు వ్యాప్తి చెంది విద్యార్థులు అనారోగ్యం బారిన పడతారన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మంచిగా చదువుకొని తల్లిదండ్రుల కలలను సాకరం చేయాలని సూచిం చారు. ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ఆమె తెలిపా రు. ఆమె వెంట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, తెదేపా నాయకులు పార్థసారథి, అవధా నం సుధీర్, దార్ల రాజేంద్ర, సుధీర్ రెడ్డి, జో తీష్, జనసేన పార్టీ యువ నాయకులు బాలు శెట్టి, కుంపటి శీను, అధికారులు పాల్గొన్నారు.






# జిల్లా కలెక్టర్ ను కలిసిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్

**తిరుపతి, మేజర్ న్యూస్:** రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్గా నియమితులైన తెరని జయరామిరెడ్డి శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జయరామిరెడ్డి తో పాటు రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్లు కరాటే చంద్ర, మదన్మోహన్, కేవీపీ పురం మండలం బీసీ సెల్ అధ్యక్షులు రామచంద్రయ్య లు జిల్లా కలెక్టర్ ను శాలువతో ఘనంగా సత్కరించారు.



# ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** నంద్యాల శ్రీశైలం పర్యటనలకు విచ్చేసిన ప్రధానమంత్రి మోడీ తిరుగు ప్రయాణం సమయంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వీడ్కోలు పలికారు. మోడీ పర్యటనతో రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశగా మారుతుందని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతి వేడుకలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భీమ గాని పల్లి సర్కిల్ నందు శ్రీకృష్ణదేవ రాయల విగ్రహం వద్ద రాయల పీపుల్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాయల్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రాయల్ మాట్లాడుతూశ్రీకృష్ణదేవరాయల సామ్రాజ్యాన్ని గూర్చి అతని పరిపాలన శైలిని గురించి కొనియాడారు ఈ కార్యక్రమంలో సిరివేలు విజయకుమార్, నానబాల మణి, రాఘవ రాయల్, జనార్ధన్ రాయల్, గోపీరాయల్, రమణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# సంతపేట లోతట్టు ప్రాంతాల సమస్యలు పరిష్కారం పై సత్వర చర్యలకు ఆదేశం

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం సాయంత్రం సంతపేట పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. బుడమల చెరువును పరిశీలించి చెరువు కట్టల అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు మొరవ నీరు సంతపేట రహదారులపై ప్రవహిస్తుండడంపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పక్కన కాలువలను తవ్వి నీరు రోడ్డు పైకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరానగర్ లో రోడ్డుపై నీరు నిలవకుండా కల్వర్టర్ ను నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న చుడా పార్కును పరిశీలించారు. విజయలక్ష్మి కాలనీ, దొంగల బావి తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పలుచోట్ల రోడ్లపై నిలిచిన వర్షపు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ఎక్కడికక్కడ నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుడిమాల చెరువు నీరు రోడ్లపై ప్రవహించడం పై ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, స్థానిక నాయకులు మోహన్ రెడ్డి, ఈశ్వర్, నరేష్, పచ్చప్ప, శశి, అశోక్, సూరి, సురేష్, అరుణ, కుప్పన్, సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## డిఎస్ఏ వైకుంఠరావుకు సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ బాధ్యతలు చేపట్టిన ప్రో వి.వైకుంఠరావును డైరీ టెక్నాలజీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ మేరకు శుక్రవారం డైరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.గంగరాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. సత్కరించిన వారిలో డైరీ టెక్నాలజీ హెడ్ డా.వి.విజయగీత, డైరీ కెమిస్ట్రీ హెడ్ డా.టి.రాజశేఖర్, డైరీ ఇంజినీరింగ్ హెడ్ డా. బి.ఎం.మంజునాథ్, ఓఎస్ఏ జి.స్ఫూర్తి, సిబ్బంది వి.రవివర్మ, డాక్టర్ కె.అనూష, ఎన్.రాము, డాక్టర్ ఎం.అనుపమ, ఎస్.భావన జి.నాగమణి ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పెద్దపంజాణి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి పుస్తకాలు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాలను వివరించి, ఆడపిల్లలు బాగా చదువులో రాణించి మంచి స్థాయికి ఎదగాలని అప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డప్ప, ఎంపీడీవో బాలాజీ, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ హేమావతి, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, పెద్దపంజాణి పిఎస్ఐ మారప్ప, ఏపీవో మురేగేష్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శివశంకర్, పెద్దపంజాణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవ పిళ్ళై, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ కల్పన, అంగన్వాడీ టీచర్లు అమృత, రూప, సీఆర్పీలు, ఎంఎస్కేలు, ఉన్నత పాఠశాలలో బహుమతి సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ దినోత్సవం అక్టోబర్ 11 నుండి 18వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతున్నాయని ఎంపీడీవో శిరీష తెలిపారు. స్థానికంగా నరహరిపేట ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో, సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమారి, వసంతాపురం సర్పంచ్ ఎన్ఎస్ రజనీకాంత్, ఏపీఎం సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్య ఆరోగ్యం ఉపాధి కోసం బాలికలను ప్రోత్సాహం అందించేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాలు నిర్మూలనపై అవగాహన కల్పించారు. బాలికలకు రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. బాలికల హక్కులను కాపాడుకోవడానికి ఈ మహోత్సవ వారోత్సవం జరుగుతాయని విద్యార్థులకు తెలిపారు. సమాజంలో స్త్రీలకు సమానత్వము కల్పించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్పంచి రజనీకాంత్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమారి, ఎంఈఓ హసన్ బాషా, ఏపిఎం సుధారాణి, ప్రధానోపాధ్యాయుడు దూర్వాసులు, ఎంఎస్కే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అంతర్జాతీయ బాలిక వారోత్సవాల్లో భాగంగా మటం ఉన్నత పాఠశాలలో శాంతిపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కల్పన సూపర్వైజర్లు సుజాత, సుగుణ, ద్రాక్షయని ఆధ్వర్యంలో వ్యాసరచనలు, డ్రాయింగ్,ఉపన్యాసాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, బాలికల ప్రాముఖ్యత, పిఓసిఎస్‌డి యాక్ట్, న్యూట్రిషన్, బాల్యవివాహాలు ఏ విధంగా అరికట్టాలి అని వివరిస్తూ బాల్య వివాహలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంఈఓ 2 చంద్రకళ తేజస్విని జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కల్యాణరామ, ఏఎన్ఎం మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు మండలంలోని వివిధ పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగాభవానిని దర్శించుకున్న బెస్త కార్పోరేషన్ చైర్మన్



**తడ, మేజర్‌న్యూస్:** కర్నూలులోని గంగాభవాని అమ్మవారిని రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ దంపతు శుక్రవారం దర్శించుకున్నారు వీరికి ఆలయ అర్చకులు అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. చైర్మన్ తో పాటు బొమ్మన ఏకాంబరం దంపతులు కూడా ఉన్నారు.

## జస్టిస్ బిఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు బి. నరసింహులు అధ్యర్యంలో శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని తెలిపి డిటికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ లో జస్టిస్ బిఆర్ గవారిపై జరిగిన దాడి అమానుషమని ఎం.ఎస్.సి అనుబంధ సంస్థలు ఈ దాడిని ఖండిస్తున్నామని వారి పేర్కొన్నారు.

# వేంకటేశ్వర స్వామి గుడిని రాజకీయాలు చేయకండి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండల రెవెన్యూ కార్యాలయం పరిధిలో ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడిని రాజకీయాలు చేయొద్దని భక్తుల మనోభావాలు దెబ్బ తీయద్దని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు చినేపల్లి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన భక్తులతో కలసి గుడి పరిధిలో విలేకరులతో మాట్లాడినారు. ప్రస్తుతం వెంకటేశ్వర స్వామి గుడి ఉన్న ఈ ప్రాంతం ప్రస్తుతం ప్రభుత్వ భూమిని, గతంలో మఠం భూములు అని తెలియజేశారు, ఈ ప్రాంతంలోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని అన్నారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టలేదని, వెంకటేశ్వర స్వామి దయతో భక్తులు దాతలు విరాళాలుగా ఇచ్చిన డబ్బుతోనే శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించారని మీడియాకు తెలియజేశారు. గత ఐదు రోజులుగా గుడిపై వస్తున్న తప్పుడు ప్రచారాలు సందర్భంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. మఠం భూములో 60 సెంట్లు అనధికారికంగా కొనుగోలు చేసిన పవన్ శ్యామ్ సుందర్ నాయుడు అనే వ్యక్తి స్వార్థంతో గుడిపైన రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

## కార్యకర్తల అండ కోసమే పంచాయతీ కమిటీలు

**: ఎమ్మెల్సీ భరత్**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్టే రానున్న కాలంలో కార్యకర్తల సంక్షేమానికి, రక్షణకు పెద్దపీట వేసి పార్టీ పటిష్టతకు జగన్ మోహన్ రెడ్డి కృషిచేస్తారని ఎమ్మెల్సీ భరత్ స్పష్టం చేశారు శుక్రవారం ఏడవ మెయిల్ మరియమ్మ గుడి దగ్గర మోరసనపల్లి కడపల్లి కర్లగట్ట నడింపల్లి తుమ్మిసి అబ్బకలదొడ్డి ఈ ఆరు పంచాయతీలకు పంచాయతీకి కమిటీలకు సంబంధించి సమావేశమయ్యారు ముఖ్య అతిథిగా పాల్గొన్న భరత్ మాట్లాడుతూ పంచాయతీల్లో రాబోయే కాలానికి ఈ పంచాయతీ కమిటీ నంబర్లే చెప్పేది పార్టీకి పునాది అని భరత్ అన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి గ్రామ పంచాయతీ పార్టీ కమిటీల నియామకాన్ని చేపడుతు పార్టీకి కష్టపడే వారికి పార్టీ అధిష్టానం ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని జిల్లా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పార్టీ సమావేశాలు ఏర్పాటు ఒక పంచాయతీకి 15 మందితో పంచాయితీ కమిటీలను ఎంపిక చేస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి మాజీ స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి వైస్ ఎంపీపీ పట్టాభి కో కన్వీనర్లు నాదమని ప్రభాకర్ రెడ్డి సర్పంచులు ఏ విజయం జగన్నాథం భాస్కర్ నడింపిల్లి చలపతి ఆర్ముగం విజయ్ కుమార్ చలం నగేష్ అశ్వత్ బాబు మంజు శ్రీరాములు గజ్జల రమేష్ అమర నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ వస్తువులపై జీఎస్‌టి తగ్గింపు



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు స్పోర్ట్స్ వస్తువులపై. జీఎస్‌టి 12శాతం నుంచి5 శాతం నకు ప్రభు త్వం తగ్గించింది అని శుక్రవారం జీ.యస్.టీ నోడల్ ఆఫీసర్ యం.జీతేంద్రబాబు అన్నారు. ఇన్ చార్జి హెచ్.యం భాస్కర రెడ్డి స్కూల్ పిల్లలకి ఆటవస్తువులు గూరించితెలియజేస్తూ,జీ.యస్.టి .తగ్గించినందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం లకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈకార్యక్రమంలో సీనియర్ గణితోపాధ్యయుడు,పి.ఆర్.టి.యు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె. కనకాచారి, ఉమాపతి(జీ.యస్.టి.ఓ) వివేల్ (ఎక్సిక్యూటివ్ టాక్స్ అధికారి) పంచాయతి కార్యదర్శి స్వర్ణదేవి, యం.పి.డి..ఓ ఆఫీసు ఉద్యోగి యశ్వంత్, వేల్ఫర్,అసిస్టెంట్ కవిత. తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టిపై అవగాహన సదస్సు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటరమపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం జిఎస్టి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కర్యక్రమంలో జీఎస్టీ నిపుణులు సింహాద్రి మన్యం హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ లో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు గురించి విద్యార్థులకు వివరించారు. విద్య వ్యాపార రంగాల వారికి జీఎస్టీ పన్నులు పై అవగాహన వారి ఆర్థిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు కళాశాల పరిపాలన అధికారి లక్ష్మయ్య అకాడమీ వైస్ ప్రిన్సిపల్ ప్రసన్న రాజు , విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విబిఆర్ చైర్మన్‌కు విద్యార్థి సంఘాలు శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వివిఆర్ ఎడ్యుకేషనల్ విద్యాసంస్థల చైర్మన్ విజయ్ భాస్కర్ యాదవ్ కు విద్యార్థి సంఘాల నేతలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను కళాశాలలో దళిత విద్యార్థి సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాదిగ జన సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్, భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు కొండ యుగంధర్, దళిత సేన జనరల్ సెక్రటరీ జెడి ప్రసాద్, మాల విద్యార్థుల సంఘం సుకుమార్, అంబేద్కర్ విద్యార్థి సంఘం ప్రభు, బిజెఆర్ఎస్ఎఫ్ కెఎం అర్జున్ సింగ్, విద్యార్థులు ఉన్నారు.

## నేడు డైరీ టెక్నాలజీలో ఫ్రెషర్స్ డే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ డైరీ టెక్నాలజీ బీటెక్ 43వ బ్యాచ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే శనివారం సిడిటీ ఆడిటోరియంలో మధ్యాహ్నం 3గంగా నిర్వహిస్తున్నట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ జి గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వీ వెటర్నరీ కళాశాల వైస్ ఛాన్సలర్ డాక్టర్ జే.వి రమణ ప్రత్యేక అతిథిగా జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు, గౌరవ అతిథులుగా డైరీ సెన్స్ డీన్ డాక్టర్ కే నాగేశ్వరరావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ బి వైకుంఠరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జిఎస్ స్ఫూర్తి పాల్గొంటారన్నారు.

## ఈ నెల 21 వ తేదీన సెలవు ప్రకటించాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఈనెల 21వ తేదీన సెలవు ఇవ్వాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో చిత్తూరు జిల్లా ఏపీటీఎఫ్ 257 జిల్లా శాఖ జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ నాయకులు అదనపు సంచాలకులు సుకుమార్ ని కలసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 21 వ తేది మంగళవారం జిల్లాలో చాలామంది ఉద్యోగ ఉపాధ్యాయులు దీపావళి పండుగలో భాగంగా కేదారీ వ్రతం చేయుచున్నందున అ రోజును జిల్లా వ్యాప్తంగా సెలవు మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు గోపీనాథ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ముక్తార్ అహ్మద్ జిల్లా కార్యదర్శి సిపి కృష్ణమూర్తి రూట ప్రెసిడెంట్ జి మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారికి చెన్నైకి చెందిన అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి శుక్రవారం పట్టు వస్త్రాలను పంపారు. రానున్న దీపావళి పండుగ సందర్భంగాశ్రీస్వామి అమ్మవార్లకు అలంకరించుటకు ఈ పట్టు వస్త్రాలను స్థానిక డాక్టర్ ప్రమీలమ్మ దంపతుల ద్వారా ఆలయ కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈవో మోహన్ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా జనరల్ సెక్రెటరీ వెదురు కుప్పం మండల ఇన్చార్జ్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నూరపాకం యువరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసిల్దారు కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలువురు ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు, మాదిగలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యువరాజు ధర్మన్న ప్రసాద్ , ముని మాట్లాడారు. అనంతరం తహసిల్దారు కు వినతిపత్రం సమర్పించారు. కాగా ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు ధర్మన్న, సీనియర్ నాయకులు ముని, సీనియర్ నాయకులు తీపినూరు వాసు, లోకనాథం, సర్పంచ్ వెంకటముని నూతన నాయకులు తిరుమలయ్య, సతీష్, హరి, సురేష్, రూపేష్ రూపేష్, భాను, వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యదర్శి మంజునాథ్, వినాయక , చిరంజీవి పాల్గొన్నారు.

## బాలికగా నాతోనే మార్పు- రండి ముందుకు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 27 సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కార్వేటినగరం నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్వేటినగరం వారి పరిధిలో నిర్వహించారు. కార్యక్రమంలో బాలికల హక్కులు, చదువుకోవాల్సిన ఆవశ్యకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, సమాజంలో ఉండవలసిన తీరు, బాల్యవివాహాలు చేసుకోకుండా వారి భవిష్యత్తు బంగారు బాట కావడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ చక్కగా వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి చక్కగా వారి భావాలు వ్యక్తీకరించిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది. బాల్య వివాహాలు చేసుకోకుండా మరియు చదువు డిగ్రీ వరకు కొనసాగిస్తామని పిల్లలందరూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు మర్రి శేఖర్ పోలీస్ డిపార్ట్మెంట్ హంస, రాజేంద్ర సిహెచ్ ఓ, ఎం ఎస్ కే నాగవేణి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజారమణి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త లోకేష్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న రెడ్డి వారి గురవారెడ్డి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కందాడు పంచాయితీ వరవ కాలువ గ్రామానికి చెందిన మండల ఐటీడీపీ నాయకులు ఎం లోకేష్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డి వారి పార్థీవ దేహానికి స్థానిక నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాని కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి లోకేష్ ప్రతిపక్షంలో పార్టీ కోసం గట్టిగా కష్టపడే వ్యక్తి మెంబర్షిప్ ఎన్రోల్మెంట్లో గానీ భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమంలోగాని పార్టీ కోసం గట్టిగా పని చేశారని కుటుంబ సభ్యులతో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కేసినేని సుబ్రహ్మణ్యం కో యూనిట్ ఇంచార్జ్ మునయ్య బుల్లయ్య తేజ సత్యం మనోజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. శుక్రవారం వెదురు కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వ ర్యంలో జాతీయ బాలికల దినోత్సవం జరిగింది. సమావే శంలో కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ కిషోర్ బాల బాలికల రక్షణ, విద్య యొక్క ప్రాముఖ్యత, పోషకాహారం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంఈఓ దామోదరం, స్థానిక సర్పంచ్ శిల్ప, ఏపిఎం పరశురాం రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, మహిళా పోలీసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో సిపిఆర్‌పై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 13 వ తేదీ నుండి శుక్రవారం వరకు శ్రీకాళహస్తి జూనియర్ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు సిపిఆర్ అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది. గుండెపోటు సమయంలో సిపిఆర్ ఎలా చేయాలి, ఎలా ప్రాణం కాపాడాలి అని తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీహరి వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు.



ఈ సి పి ఆర్ వారోత్సవాల్లో చివరిరోజు ఎంజీఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ విద్యార్థులకు సిపిఆర్ అవగాహన కల్పించడం కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్లు, ఎంజీఎం సిబ్బంది ముందుండి అన్ని ఏర్పాట్లు చూసుకున్నారని రాబోయే రోజుల్లో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని శ్రీకాళహస్తి ప్రజలు ఆరోగ్య దృష్ట్యా ఏంజీఎం గ్రూప్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సి పి ఆర్ వారోత్సవాల్లో భాగంగా సి పి ఆర్ యొక్క అవసరతను గ్రహించి సహకరించిన ఎంజీ ఎం జూనియర్ కాలేజ్, రాయలసీమ జూనియర్ కాలేజ్, విక్రమ్ జూనియర్ కాలేజ్, వంశీ జూనియర్ కాలేజ్, ఆక్స్ఫర్డ్ డిగ్రీ కాలేజ్ యాజమాన్యాలకు ధన్యవాదములు తెలిపారు.

# ప్రజా దర్బార్లో వచ్చిన సకాలంలో పరిష్కరించండి

**- ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజల వినతులను సకాలంలో పరిష్కరించాలని మేయర్ ఎస్ అముద చెప్పారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం ప్రజాదర్బార్ లో శుక్రవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు సంబంధించిన ప్రజలు కార్యక్రమానికి విచ్చేసి తమ సమస్యలపైన వినతులు సమర్పించారు. హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్, ఉపాధి అవకాశాలపై వినతులు అందించారు. పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 28 వినతులు అందాయి. కార్యక్రమంలో మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, ఎంఈ వెంకటరామి రెడ్డి, డీఈ వెంకట రమణ, డిప్యూటీ తాహశీల్దారు ఇబ్రహీం తెదేపా నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన ప్రాజెక్టుల ఆవిష్కరణతో పారిశ్రామిక అనుభవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నూతన ప్రాజెక్టుల ఆవిష్కరణతో పారిశ్రామిక అనుభవం లభిస్తుందని ఆ దశగా విద్యార్థులు ఆవిష్కరణలు చేపట్టాలని రిమ్స్ ప్రిన్సిపల్ ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బైరాగి పట్టెడలోని కొండారెడ్డి రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాలలో రెండు రోజుల ఇండస్ట్రియల్ వర్క్ షాప్ ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ



కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఈ వర్క్ షాప్ లో అకాడమిక్ సిలబస్ తో పాటు మేనేజ్మెంట్ నైపుణ్యాలను పెంచుకోవచ్చు అన్నారు. నూతన ప్రాజెక్టులను రూపొందించి ఆవిష్కరిస్తే పారిశ్రామిక అనుభవం వస్తుందని తెలిపారు. విద్యార్థులు వివిధ నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉన్నతస్థాయి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని వాటి ద్వారా ఉన్నత లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ వర్క్ షాప్ లో ఎంబీఏ మూడవ సెమిస్టర్ విద్యార్థులు 120 మంది వివిధ ప్రాజెక్టులను రూపొందించగా 60 మంది విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించేలా కార్యచరణ రూపొందించామని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో కళాశాల చైర్మన్ వై కొండారెడ్డి, వై ఆనంద రెడ్డి, వై విజయ రెడ్డి, హెచ్ ఓ డి లు డాక్టర్ పి నిరంజన్ రెడ్డి, పి మధుర, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరివేసుకొని తమిళనాడు వాసి మృతి



**తడ, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనక ఓ ఇంట్లో కుటుంబ కలహాలతో తమిళనాడుకు రాష్ట్రం, ఆవిద ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన ఘటన తడ పట్టణంలో చోటు చేసుకుంది. తడ పోలీసులు వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రానికి చెందిన కేశవన్ (36 సం) శ్రీ సిటీలోని పేపర్ కంపెనీ లో పనిచేస్తూ పట్టణంలో వెంకటేశ్వర స్వామి గుడి వెనకాల ఓ ఇంట్లో కాపురం ఉంటున్నారు అయితే కొంతకాలంగా భార్యాభర్తలకు కుటుంబ కలహాలు రావడంతో భార్య అలిగి వెళ్లడంతో మనస్తాపం చెంది శుక్రవారం అతను నివాసం ఉంటున్న ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందాడు స్థానికులు పోలీసులకు చరమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించి అనంతరం బంధువులకు అప్పగించారు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం తడ ఎస్సై కే కొండప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సుప్రీంకోర్టు జడ్జిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి తాహసిల్దార్ కార్యాలయం, తొట్టంబేడు తాహసిల్దార్ కార్యాలయంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని తాసిల్దారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఇర్ల.రాజా నిరసన చేసి డిమాండ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు మన్నేపల్లి.ఈశ్వర్, శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పాలూరి.వెంకటముని, తొట్టంబేడు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాపులూరు.బాలు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం పట్టించుకోని అధికారులు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలం లోని గత రెండు రోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పలు ప్రాంతాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిల్లకూరు, జీలపా టూరు గ్రామాల్లో విద్యుత్ అంతరాయంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. విద్యుత్ శాఖ ఏఈ అందుబాటులో లేకపోవడం, ఆ శాఖ సిబ్బంది వినియోగదారులకు సరైన సమాధానం, సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల ప్రజలు విద్యుత్ అంతరాయంతో తిప్పలు పడుతున్నారు. ఆ శాఖ ఉన్నతాధికారుల స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## నేటి నుండి వారం సంత ప్రారంభం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కమ్మపల్లి సమీపంలోని కుడలి వద్ద శనివారం నుంచి వారపు సంత ప్రారంభిస్తున్నట్లు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్న బాబు తెలిపారు శుక్రవారం కమ్మపల్లి కమ్యూనిటీ హాల్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య రైతులు పండించిన తాజా కూరగాయలు గ్రామాల్లోనే విక్రయించేందుకు అనుకూలంగా ఈ సంతను ఏర్పాటు చేస్తున్నామన్నారు కొనుగోలుదారులకు వినియోగదారులకు సౌకర్యవంతంగా మధ్యవర్తులు లేని లేకుండా సంతను నిర్వహిస్తామన్నారు సుమారు 60 గ్రామాల ప్రజలకు ఈ సంత అందుబాటులోకి తెస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14 బాయ్స్, గర్ల్స్ జిల్లా హాకీ టీం ఎంపిక



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ హాకీ డిస్ట్రిక్ సెలక్షన్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చంద్రగిరిలో నిర్వహించారు. క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిహెచ్ఎస్ చంద్రగిరి హెచ్ఎం ఎం శారద , గర్ల్స్ హై స్కూల్ చంద్రగిరి ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి , స్కూల్ గేమ్స్ సెక్రటరీ కిషోర్ కుమార్ ,భార్గవి , వ్యాయామ ఉపాధ్యాయులు మదనమోహన్, నజీమా ,పూర్ణ శరత్చంద్ర ,అపర్ణ, శ్రీమన్నారాయణ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ రావడం జరిగింది.

# ఘనంగా కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం





**చంద్రగిరి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం తెల్లవారి జామున కల్యాణ వెంకటేశ్వర స్వామి వారిని మేల్కొల్పి నిత్య కైంకర్యాలు చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వార్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాల్లో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం, ఇతర సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఉభయ దేవరులతో కలిసి, ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ట నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణను విజయవంతం చేయండి

## సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి



**చిట్టమూరు మేజర్‌న్యూస్:**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆపార్టీ చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చిట్టమూరు ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలోని ఆలేటిపాడు, చిట్టమూరు, రంగనాథపురం గ్రామాలలో కోటి సంతకాల మహా ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపిన ఆయన ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సీపీ గూడూరు సమన్వయకర్త మేరుగ మురళి హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి నాయ కుడు, కార్యకర్త కోటి సంతకాల ప్రజాఉద్యమాన్ని ముందుకు నడిపించాలని, ప్రభుత్వం స్పందించేలా భాగస్వాములు కావాలని కోరారు. పేదవాడికి వైద్య సేవలను ఉచితంగా అందించే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దారుణమని మహా ఉద్యమాన్ని ముందుకు నడిపించి, విజయం సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# శ్రీవారికి కొప్పెరవంశస్థులు గంగాళం సమర్పణ

### కొప్పరవాండ్ల పల్లెలో ప్రత్యేక పూజలు
### పంచలోహాలతో తయారు చేయబడిన గంగాళం
### 18వ శతాబ్దం నుంచి కొనసాగుతున్న ఆచారం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం విమాన వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తరువాత భక్తులు హుండీ వద్దకు వెళ్లి భక్తి శ్రద్ధతో నమస్కరించి భక్తులు కానుకలు హుండీలో సమర్పిస్తారు. తెల్లటి వస్త్రంలో గంగాళం వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉంటారు. దీనినే మన శ్రీవారు హుండీలా భావించి కానుకలు సమర్పిస్తుంటాం తెల్లటి వస్త్రం లోపల ఉండే గంగాళం కొప్పెర అని కూడా అంటారు. అయితే కొప్పర అనే పదం ఎక్కడి నుంచి వచ్చింది ఎందుకు వచ్చింది శ్రీవారి పాదాల చెంత తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి పంచాయితీ పరిధిలోని కొప్పర వాండ్లపల్లె అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో కొప్పర వంశస్థులు ఉండేవారు గతంలో శ్రీవారి హుండీని కొప్పెర వంశస్థులే ప్రత్యేక పూజలు చేసి గ్రామము నుండి ఊరేగింపుగా శ్రీవారి మెట్టు నడకమార్గం ద్వారా తిరుమలకు తీసుకెళ్లి శ్రీవారికి పూర్వికులు సమర్పించే వారు హుండీ దగ్గర కాపులా ఉండేవారు అప్పటినుంచి ఇప్పటి వరకు అదే ఆచారాన్ని కొనసాగిన్తున్నారు కొప్పర వాండ్లపల్లి గ్రామస్తులు కొప్పెర వంశస్థులు సమర్పించే గంగాలానికి కొప్పెరని పేరు కూడా వచ్చింది అందులో భాగంగా కొప్పెర వంశిస్థులు అయిన సాయి సురేష్ సంవత్సరానికి ఒకసారి శ్రావణమాసం ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు తన స్వగ్రామమైన కొబ్బరిలో గంగారానికి వినాయక స్వామి ఆలయంలో పెట్టి గ్రామస్తులంతా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధతో గ్రామంలో తిరిగి పూజలు నిర్వహించి కుప్పెర వంశిస్తులైన సాయి సురేష్ కుటుంబ సభ్యులు శుక్రవారం తెల్లవారుజామున గంగాలన్నీ కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక వాహనంలో తిరుమల శ్రీవారి ఆలయానికి తీసుకెళ్లారు తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని గంగాలాన్ని టిటిడి అధికారులకు సమర్పించారు ఈ సాంప్రదాయం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతుంది గంగాళం ని సమర్పించడం వల్లనే ఈ గ్రామానికి కొప్పర వాండ్ల పల్లిగా పేరు వచ్చిందని పెద్దలు చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో కొప్పెర వంశస్థులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జేఈఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను టిటిడి అధికారులతోకలిసి శుక్రవారం టిటిడి జేఈఓ వి.వీరబ్రహ్మం పరిశీలించారు. జేఈఓ మాట్లాడుతూ టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలకు నవంబర్ 15లోపు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తుల రద్దీ నేపథ్యంలో ముందస్తుగా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చలువపందిళ్లు, రంగోళీలు, క్యూలైన్లు, బారీకేడ్లు తదితర ఇంజినీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వాహన సేవల్లో పాల్గొనే ఇతర రాష్ట్రాల కళాబృందాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. శుక్రవారపు తోటలో పుష్పప్రదర్శనశాలతో పాటు ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని ముందుగా అంచనా వేసి అన్నప్రసాదాలను తయారు చేసుకోవాలన్నారు. భక్తులకు సరిపడా తాత్కాలిక, మొబైల్ మరుగుదొడ్లను అందుబాటులో ఉంచాలని, మెరుగ్గా పారిశుద్ధ్యం ఉండాలని జెఈఓ సూచించారు. భక్తులకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో పాటు అంబులెన్సులు, మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. టీటీడీ నిఘా, భద్రతా అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమితీర్థం రోజున భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు, పారిశుద్ధ్యం పనులకు అదనపు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. పంచమితీర్థం రోజున విశేషంగా వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, పూడి వద్ద జర్మన్‌షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వెలుపలికి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలన్నారు. టిటిడి జేఈఓ అధికారులతో కలిసి పద్మసరోవరం, నాలుగు మాడ వీధులు, తోళ్ళప్ప గార్డెన్స్, ఫ్రైడేగార్డెన్స్, ఎగ్జిబిషన్ ప్రాంతం, ఉద్యానవన ప్రదర్శన శాల, జిల్లా పరిషత్ హైస్కూల్, పూడి హోల్డింగ్ పాయింట్, నవజీవన్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, సెల్వం, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, జగదీశ్వర్ రెడ్డి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ సునీల్, సీఎంఓ నర్మద, ఏవీఎస్వో రాధాకృష్ణ, అర్చకులు బాబు స్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి యదేచ్ఛగా దుకాణాలు ఏర్పాటు చేసి విద్యుత్ స్తంభాన్ని ఆక్రమించి ఏకంగా స్లాబ్ వేయడం జరిగింది. మునిసిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, విద్యుత్ అధికారులు గానీ ఇతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సిపిఐ పార్టీ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి ప్రశ్నించారు. శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున యదేచ్ఛగా ఆక్రమణలు చేపడుతుంటే ఆయా శాఖ అధికారులు ఎందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆయా శాఖ అధికారులు ఆక్రమణదారుడు పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ యూనియన్ నాయకులు అంజి బాయ్, వెంకటేష్, ఏఐటియుసి నాయకులు జనార్ధన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ మునిరెడ్డి గృహ ప్రవేశానికి హాజరూన మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇసుక తాగేలి ఎంపీటీసీ ముని రెడ్డి నూతన గృహప్రవేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యాక్రమానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు కునాటి రమణయ్య యాదవ్, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మాధవమాల సర్పంచ్ కరీముల్లా, పాతవి రాపురం సర్పంచ్ గురవారెడ్డి,పార్టీ ఉపాధ్యక్షులు రాజారెడ్డి, లోకనాథ్ రెడ్డి, పెరుమాళ్, జల్లి ప్రసాద్, మునిరత్నం నాయుడు, ప్రభు,కోబాకు సర్పంచ్ చంగల్రాయులు, ఏ లోకేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మహేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాపురం జలాశయంలో జనరేటర్ వద్ద ఆయుధ పూజ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయతీలో పరిధిలో ఉన్న కృష్ణాపురం జలాశయం వద్ద శుక్రవారం ఆయుధపూజ జలాశయం అధ్యక్షులు అన్నామలై (ముని కృష్ణయ్య): డి ఈ వరప్రసాద్, ఏఈ భాస్కర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ఉపాధ్యక్షులు అప్పలరాజు, రాజా ,రమేష్, చిన్నప్ప రాజు, బాలాజీ, హేమంత్ రెడ్డి, చిరంజీవి, సోము రాజా రైతులు పాల్గొన్నారు.




## మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు**



**పలమనేరు మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలమనేరు మహాత్మా గాంధీ పార్క్ లోని మహాత్మాగాంధీకి ఏఐటియుసి మున్సిపల్ కార్మికులు వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు ఎవరు చేయలేని పనిని చేస్తూ అతి తక్కువ జీతంతో పని చేసుకుంటున్నా పరిశుద్ధ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వంనిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే వాళ్లనే కార్మికులు వేరే గత్యంతను లేక గద్యంతరం లేక గత్యం తరం లేక సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు సంబంధిత అధికారులు ఉద్యోగం చేసుకొని సమస్యను పరిష్కరించి నాయకులతో చర్చించి సమస్యను సామ్రాజ్యం కోరుతుందా సామ్రాస్య పూర్వకంగా చర్చించి ఏడవ తేదీ జరగనున్న సమ్మెను పూర్వంప చేసి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు తెలుగు పి రఘు బుర్ర మంజునాథ్ బాబు, వి రమేష్ నాయకులు టి.శ్రీనివాసులు, జి.జాన్ ఆనంద, హెచ్. బాబు, సి.మురళి లక్ష్మమ్మ, అరుణ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయ కుంభబిషేకం



**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రాళ్ళబూదుగూరు కొండతిమ్మనపల్లి గ్రామాల మధ్యన భక్తుల సహకారాలతో నూతనముగా శ్రీ లక్ష్మినరసింహస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి, నవగ్రహాలు స్థాపన నూతన దేవాలయం నిర్మించారు. బుధవారం నుండి మూడు రోజుల పాటు పూజలు నిర్వహించి శుక్రవారం నాడు దేవతామూర్తులకు ప్రాణ ప్రతిష్ట కుంభాభిషేకం నిర్వహించి ఆలయం లోని దేవతమూర్తులకు విశేష పూజ కార్యక్రమాలు అర్చకుల చే నిర్వహించారు. ఆలయ నిర్మాణాన్ని భక్తాదుల సహకారంతో పూర్తి చేసినామని ఆలయ ధర్మకర్త శంకరప్ప, రాళ్ళబూదుగూరు, కొండతిప్పనపల్లి గ్రామస్తులు తెలిపారు. అశేషంగా ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నుండి దేవాలయంలో 48 రోజులపాటు విశేష పూజలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

## సిపిఆర్ చికిత్సపై అవగాహన

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కేఎం పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయుర్వేదిక్ వైద్య అధికారి దీపిక ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సి పి ఆర్ కార్డియో పల్మనరీ రీసాటిటేషన్ ద్వారా గుండె కొట్టుకోవడం నిలిచిపోయినప్పుడు ఉపయోగించే ఒక ఆత్మవసర ప్రక్రియ అని ఇది ప్రాణాలను కాపాడడానికి ముఖ్యంగా గుండెపోటు లేదా మునిగిపోవడం వంటి పరిస్థితుల్లో సహాయపడుతుందని తెలిపారు టీపీఎఫ్ ద్వారా మెదడుకు రక్తానికి పంపడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితుల్లో నివారించడమే ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సి రామాపురంలో ఆర్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

**- వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందిస్తాం**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలో సి రామాపురం లో తిరుపతి ..పచ్చికాపల్లం ప్రధాన రహదారి వద్ద లిటిల్ ఏంజెల్స్ విద్యాసంస్థల అధినేత కె రమాదేవి రాజగోపాల్ రెడ్డి కుమార్తెలతో కలిసి ఆర్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు. వినియోగదారులకు



నాణ్యమైన ఆయిల్ అందిస్తామన్నారు. వినియోగదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే నాణ్యమైన ఆయిల్ అందిస్తామన్నారు. మండల ప్రజలతోపాటు తిరుపతి, వెదురు కుప్పం మండల ప్రజలకు ఎప్పుడు ఈ యొక్క ఫిల్లింగ్ స్టేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి రామాపురం సర్పంచ్ కె సుబ్రహ్మణ్యం రెడ్డి,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు కొట్టే నరసింహా రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, కొల్లం గుంట మునిరామిరెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, వివిధ విద్యాసంస్థలు అధినేతులు శ్రీకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రవీంద్ర రెడ్డి,ఓ వెంకట రమణ రెడ్డి, తమ్మినేని వెంకటేశ్వర్లు, రఘు,తిరుపతి డివిజనల్ రీటైల్ సేల్స్ మేనేజర్ జయంత్ కుమార్, ఐఓసియల్ సేల్స్ మేనేజర్ ప్రభాకరన్, తిరుపతి డివిజనల్ ఐఓసియల్ చీఫ్ మేనేజర్ సత్యనారాయణ,యం శేఖర్ రెడ్డి, మేనేజర్ జనార్ధన్, బత్తి రెడ్డి గారి ముని కృష్ణారెడ్డి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై కృపా లక్ష్మి ఫిర్యాదు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్తీ మద్యంపై వైయస్సార్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు గత నాలుగు రోజుల క్రితం కార్యాలయం వద్ద కల్తిమద్యంపై గంగాధర్ నెల్లూరు వైయస్సార్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు కృపా లక్ష్మి ఆధ్వర్యంలో కల్తీ మద్యంపై నిరసన తెలిపామని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ సామరసంగా నిరసన తెలిపితే దీనిపై గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ అసభ్యకరంగా మాట్లాడడం వెంటనే అతనిపై కేసు నమోదు చేయాలని ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విషయంపై రాష్ట్ర మహిళా కమిషనర్ కు, ఎస్సీ ఎస్టీ కమిషనర్ కు కమిషన్కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, ఎం పీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు ఎంపీటీసీలు, శేఖర్ రాజు, ధనంజయ వర్మ, చందు రాజు, వెంకటరత్నం, మనీ మోహన్ కుమారి, తోపిస్ ఖాన్, రవి, ధన శేఖర్ యాదవ్ , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేస్తున్నాం

**- ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి నగర పాలక పరిధి లోప్రతి డివిజన్ లోనూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక 35 వ వార్డు భవాని నగర్ లో సుమారు 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ కాలువలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య లు ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ లు పాల్గొన్నారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పలు డివిజన్ లలో ఇప్పటికె రోడ్లు వేయడం జరిగిందని, మళ్ళీ 50 లక్షల రూపాయలు వెచ్చించి రోడ్లు, భూగర్భ డ్రైనేజి కాలువలు భవానీ నగర లో నిర్మించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా 50 కోట్ల నిధులతో నగరంలోని పలు డివిజన్ లలో అభివృద్ధి పనులను వేగంగా చేస్తున్నామని ఆయన తెలిపారు. రోడ్లు, మురుగునీటి కాలువల పూర్తి,విద్యుత్ దీపాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు . కాగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. 15 వ ఫైనాన్స్ కమిషన్ నుంచి 30కోట్ల తో చేపట్టిన పనులు త్వరలోనే పూర్తి కానున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి సూచనల మేరకు నగరంలో ప్రజలకు అవసరమైన రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ నిధులు రాగానే ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. టిటిడి పరిపాలన భవనం పక్కన ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందిగా మారినట్లు ఫిర్యాదులు వచ్చినట్లు ఆమె చెప్పారు. వాహన యజమానులు వారంతట వారే వాహనాలను తీసేయాలని లేకుంటే పోలీసులు చర్యలు తీసుకుంటారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఇంజినీర్ గోమతి, డి. ఈ. ప్రసాద్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

**పలమనేరు మేజర్ న్యూస్:** ఎస్వీసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శు క్రవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... భారత ప్రభుత్వం జీఎస్టీ2.0 సంస్కరణలు తీసుకొచ్చిందని ఇది ప్రజలకు నేరుగా లాభం చేకూర్చే పెద్ద మార్పు అని దీర్ఘ కాలిక రోగాలతో బాధపడే వారికి మందుల ధరలను తగ్గించే ఆరోగ్య సేవలు చౌకగా చేయటం ద్వారా ప్రతి కుటుంబంలోనూ కాస్త ఉపశమనం కలిగినట్లు తెలియజేశారు. అంతేకాకుండా 36 రకాల ప్రాణ రక్షణ మందులపై పూర్తిస్థాయిలో జీఎస్టీ తగ్గించిందని తెలిపారు. అంతేకాకుండా పెరుగుతున్నటువంటి జీవన వ్యయాన్ని తగ్గించాలని ఉద్దే శంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబులను అందులోని వస్తు వులను తగ్గించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు కళాశాల సిబ్బందితో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, డాక్టర్ బెనర్జీర్ డాక్టర్ వాసు, డాక్టర్లు సుబ్బయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేష్ బాబు, జయ శంకర్, రాజేష్, కిరణ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## కొటాల పి హెచ్ సి లో సేవ్ ది గర్ల్ చైల్డ్ కార్యక్రమం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కొటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముంగిలి పట్టు గ్రామ సమాఖ్యా సమావేశము జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ పాల్గొని, మహిళా సంఘాల సభ్యులకు సేవ్ ది గర్ల్ చైల్డ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల సంరక్షణ ను బాధ్యత గా తీసుకొని భావితరాల వారికి ఆడబిడ్డను అందించేలా చూడాలని అన్నారు. నేడు బాలికల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. సమాజంలో కొంతమంది లింగ వివక్షకు పాల్పడి లింగ నిర్ధారణ చర్యలకు పాల్పడడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఎవరైనా లింగ నిర్ధారణ చర్యలకు పాల్పడితే వారికి శిక్ష లుంటాయని తెలిపారు. కార్యక్రమం లో సంఘమిత్ర, ఇతర సభ్యులు ఆశ కార్యకర్త నాగరాజమ్మ పాల్గొన్నారు.

## హ్యాపీ పీరియడ్స్ అండ్ హెల్దీ యూటెరస్ అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య. ఐ.వి.లలితకుమారి మార్గదర్శకత్వంలో ఫెమి9: హ్యాపీ పీరియడ్స్ అండ్ హెల్దీ యూటెరస్ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమం డాక్టర్ కె.రుక్మిణి హృద్యమైన స్వాగత భాషణంతో ప్రారంభమైంది. డాక్టర్ కె.ఆర్.పద్మ ముఖ్య అతిథులను పరిచయం చేస్తూ, వారిని మెన్స్ట్రువల్ హెల్త్ ఎడ్యుకేటర్లు సామాజిక పారిశ్రామిక వేత్తలుగా చేసిన కృషిని వివరించారు. జయశ్రీ కె ఫెమి9 మెన్స్ట్రువల్ హైజీన్ ఎడ్యుకేటర్ అండ్ సోషియల్ ఆంట్రప్రెన్యూర్ నెట్‌వర్క్, ఏపీ, తెలంగాణ వారందరికీ సులభంగా అర్థమయ్యేలా, స్ఫూర్తిదాయకంగా ఇంటరాక్టివ్ ప్రసంగించారు. పీరియడ్స్ చుట్టూ ఉన్న అపోహలను తొలగిస్తూ, శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ, గర్భాశయ ఆరోగ్యానికి సర్వాంగీణ పునరుత్పత్తి ఆరోగ్యానికి ప్రాధాన్యతను వివరించారు. మెన్స్ట్రువల్ సైకిల్ అవగాహన పిసిఓఎస్ ఫైబ్రాయిడ్స్ గురించి అవగాహన హార్మోనల్ బ్యాలెన్స్‌కి అవసరమైన పోషకాహారం, పీరియడ్స్ సమయంలో మానసిక ఆరోగ్యం, సుమారు 600 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం వినోదాత్మకంగా సాగింది. జ్ఞానం పంచిన వేదికగా నిలిచింది. అనంతరం డాక్టర్ బి.హేమావతి కృతజ్ఞతా శతకాన్ని సమర్పించారు.



# సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన అవసరం

**ఆయుర్వేదిక్ వైద్యులు శేఖర్**
**-ప్రథమ చికిత్సలో కీలకం సీపీఆర్**
**-సీపీఆర్' పై కురుగొండ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన**




**ఓజిలి,మేజర్ న్యూస్:** ఆకస్మిక కార్డియాక్ గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలు రక్షించవచ్చని, దీనిపై ప్రతీ ఒక్కరికి అవగహన అవసరమని కురుగొండ ఆయుర్వేదిక్ వైద్యులు శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం కురుగొండ గ్రామంలోని గిరిజన కాలనీ లో,కురుగొండ జడ్పీ హైస్కూల్లో ఆయుర్వేదిక వైద్యులు శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు సీపీఆర్ (కార్డియో పల్మోనరీ రిసిసిటేషన్) అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎవరికైనా గుండెనొప్పితో అకస్మాత్తుగా క్రింద పడిపోతే దగ్గరలోని హాస్పిటల్ కి వెళ్ళేలోపు సీపీఆర్ ద్వారా ప్రథమ చికిత్స ఎలా అందించాలో ప్రాక్టికల్స్ గా పిల్లలకి చూపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఇటువంటి కీలకమైన ప్రథమ చికిత్సా పద్ధతులపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, తోటి వారికి ఆపద సమయంలో సహాయం చేయడానికి తోడ్పడుతుందని ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి కార్డియాక్ అరెస్ట్ వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారు సీపీఆర్‌తో ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడుతున్నారన్నారు.అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు సీపీఆర్ చేస్తే ప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ చేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈనెల 13వ తేదీ నుంచి 17 వరకు వారం రోజుల పాటు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శుక్రవారం పలువురు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని పోలి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దయాకర్ యాదవ్ తల్లి వృద్ధాప్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బియ్యపు మధుసూదన్ రెడ్డి గ్రామానికి వెళ్లి దయాకర్ యాదవ్ తల్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం దయాకర్ యాదవ్ ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండలంలోని పాపనపల్లి గ్రామానికి చెందిన పెంచలయ్య కుమారుడు నవీన్(21), వెంకటసుబ్బయ్య కుమారుడు పవన్(20) బుధవారం సాయంత్రం సొంత పనుల నిమిత్తం వెంకటగిరికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా శ్రీకాళహస్తి మండలంలోని ఆంజనేయపురం వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పాపనపల్లి గ్రామానికి చేరుకొని పవన్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, ఇనగలూరు సర్పంచ్ చెలికం నాగరాజు రెడ్డి, నాయకులు నరేష్ రెడ్డి, శివకుమార్, కలివేలయ్య, ఈశ్వరయ్య, చిన్నబ్బయ్య యాదవ్, ప్రసాద్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, లవ్ కుమార్ నాయుడు, కృష్ణయ్య, రామకృష్ణయ్య, వెంకటరత్నం, సుధాకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.





## కలెక్టర్ వెంకటేశ్వర్ ను కలిసిన ఎన్ఎస్ఆర్ కాలనీవాసులు

**– కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన ఎన్ఎస్ఆర్ కాలనీ దళిత గ్రామస్తులు.**

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట పురపాలక సంఘం ఎన్ఎస్ఆర్ కాలనీ విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో రైల్వే అధికారులు స్థానిక దళితుల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీలో పరిధిలో ఎన్ఎస్ఆర్ కాలనీ నందు గల 78 ఆ నెంబర్ రైల్వే గేటు ఉన్నది అక్కడ గత నెల (26/8/2025) నుండి ఇప్పటివరకు మరమతుల పేరుతో గేట్లు మూసి వేయడం జరిగింది.ఆ గేటు ద్వారా ఎంతో మంది ప్రజలు 400 పైచిలుక కుటుంబాలు ఆ గేటు ద్వారా వాళ్ళ రాకపోకలు సాగిస్తున్నారు. అదేవిధంగా ఉదయం నిద్ర లేచి కూలిపోయిన కూలీ వాళ్లు స్కూలుకి కాలేజీకి వెళ్లే విద్యార్థిని విద్యార్థులు మరో దివ్యాంగులు వాళ్ల పని నిమిత్తం వెళ్లడానికి మరియు ఎవరైనా చనిపోతే వారి సవాన్ని తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ప్రస్తుతం వస్తున్న దారిని మూసేయడం వల్ల విద్యార్థులు సుమారు ఐదు కిలోమీటర్లు నడిచిపోవాలని కూలీలు పనికి పోవాలన్న ఏదైనా ప్రమాదం జరిగి హాస్పిటల్ కి వెళ్ళాలన్నా దివ్యాంగులు వృద్ధులు హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న టౌన్ కి వెళ్లాలన్న ప్రజలు అన్నారు. అంతేకాకుండా సుమారు 400 కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే పాత ఎమ్మార్వో ఆఫీసు వెనకాల ఉన్న స్వర్ణముఖి నది ఒడ్డున స్మశాన వాటికకు వెళ్లాలంటే సుమారు 5కీ.మీ నడిచి పోవాలి అన్నారు.అలాగే ఆప్రాంత మహిళలు ఉపాధి కోసం చాల మంది పరిశ్రమలకు వెళ్తుంటారు. రాత్రి సమయంలో రావాలంటే భైందోళనగా వుంది.ఆ సమయంలో దారిలో రావడం చాలా ప్రమాదకరమని ఆదారిలో ఎంతోమంది అక్కడ మద్యం సేవిస్తూ ఉంటారు.ఆ సమయంలో ఆడబిడ్డలు ఆ దారిలో రావాలంటే చాలా ప్రమాదకరమని కలెక్టర్కు విన్నవించుకున్నారు..మా సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.వారికి స్థానికులంగా కలెక్టర్ స్పందించి వెంటనే సులూరుపేట ఆర్డీవో కి ఫోన్ చేసి ఈ సమస్యని త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తడుకు చందు గోవిందు శ్రీనివాస్, జడ వెంకటేష్ ,కప్పల ముని రాజా, అజయ్, కుమార్,రామోజీ, వెంకటరమణయ్య, దారా శేఖర్, అజయ్, వినోద్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసి దండికుప్పం చెరువుకు జలహారతి

**శాంతిపురం మేజర్ న్యూస్:** నారా చంద్రబాబు నాయుడు కృషి తో హంద్రీ నీవా ద్వారా కృష్ణమ్మ జలాలతో కుప్పం నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు తరలించి చెరువులు నింపుతున్నామని మధ్యలో సమృద్ధిగా వర్షాలు పడి త్రాగు, సాగు నీటికి కరువు లేకుండా ఉండడం శుభపరిణామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలియజేశారు. శుక్రవారం మండల పరిధిలోని దండికుప్పం వద్ద గలచెరువులో జల హారతి కార్యక్రమం నిర్వహించారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపి జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. గతంలో చెరువులను అభివృద్ధి చేసింది టీటీడీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో సరైన మరమ్మతులు లేక చెరువులు ఆనకట్టలు, తూములు దెబ్బ తిన్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందన్నారు. చెరువులకు గండి పడకుండా, తూముల మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూమిలో నీటి సామర్థ్యం పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై అధికారులకు సూచనలు చేసామని, వీలైనంత త్వరగా చెరువుల మరమ్మత్తులు పూర్తి చేసి, బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం ,మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఉడ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,జనసేన ఇన్చార్జ్ డాక్టర్ నరేష్,మండల అధ్యక్షులు, ఉదయ్ కుమార్ మాజీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు విజయరామిరెడ్డి క్లస్టర్ ఇన్చార్జిలు, చంద్రశేఖర్ పి వి నాగరాజు ఆర్ఎస్ మనీ విజయ్ కుమార్ యూనిట్ ఇన్చార్జిలు పలువురు డైరెక్టర్లు అనసూయ శ్యామల మరియు కూటమి సభ్యులు దండికుప్పం గ్రామపంచాయతీ ప్రజలు, ముని రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



## "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్"కార్యక్రమాన్ని ఖండిస్తున్నాం

**-జీఎస్టీ ఎక్కడ తగ్గింది..దీనికోసం సభలా?**
**-మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ మండిపాటు**




**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** ప్రజల సొమ్మును 15 కోట్లు వృధా చేసి నిన్నటి రోజున కర్నూల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన "సూపర్ జివిస్టి- సూపర్ సేవింగ్స్"పేరుతో నిర్వహించిన బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ తరఫున తాము పూర్తిగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు.శు క్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రం ఇప్పటికే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమయంలో 15 కోట్లు ఖర్చుపెట్టి ఈ సభను నిర్వహించడం అవసరమా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2010లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తిరుపతి ఎయిర్పోర్టు వద్ద ఒక సభ, మన్నవరం బెల్ ఫ్యాక్టరీ వద్ద మరొక సభ పెట్టారు.దానికోసం పదివేల మందితో సభను నిర్వహిస్తామని తాలు చెబితే.. ఆయన ఏమాత్రం ఒప్పుకోలేదని, కేవలం ఐదు వందల మందితో ఆర్థిక భారం పడకుండా సభను నిర్వహించామని అన్నారు.జివిస్టి ఎక్కడ తగ్గింది? పెట్రోల్ డీజిల్ తగ్గిందా? నిత్యవసరాలు తగ్గాయా? ప్రజలు ఈ జీఎస్టీ తగ్గడం వల్ల సంతోషంగా ఉన్నారా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన నిలదీశారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చామని నిన్నటి సభలో ఒక పెద్దమనిషి చెప్పాడు.వాస్తవానికి దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్,కాంగ్రెస్ పాలనలోనని తేల్చి చెప్పారు.తాను ఎంపీగా ఉన్న సమయంలో అప్పటి చిత్తూరు జిల్లాకు 7 నేషనల్ హైవేస్ కావాలని అడిగితే.. ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ వాటిని మంజూరు చేయడం జరిగిందన్నారు.ఏడు నేషనల్ హైవేస్ ప్రారంభించినప్పుడు ఎక్కడా ఒక కొబ్బరికాయ కొట్టలేదు.కర్పూరం వెలిగించలేదు.కారణం మా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రచారం అవసరం లేదని ఆ విధంగా చేయడం జరిగింది అన్నారు.2014 ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో దేశంలో నల్లధనం ఎక్కువగా ఉందని,తాము అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు డబ్బు పంచుతామని చెప్పారు.వారు పంచారా? ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు దేశవ్యాప్తంగా ఇస్తామని చెప్పి ఇచ్చారా అంటూ మోడీపై ధ్వజమెత్తారు.రష్యా నుండి తక్కువ ధరకు దిగుమతి చేసుకున్న పెట్రోల్, డీజిల్ ఎవరికి మోడీ పంపారని, ఆదాయం ఎవరి జోబులోకి వెళ్లిందని ప్రశ్నించారు.దేశవ్యాప్తంగా 14.5 లక్షల కోట్లు రుణమాఫీ చేశామని సంకలు గుద్దుకుంటున్నారు. అందులో ఎంత స్కామ్ జరిగిందో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నోరు మెదపకుండా నిర్మలంగా ఉండడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తొందర బాబు అయ్యాడని, కాబట్టే..ప్రతి విషయంలో తొందర పడుతున్నారని అన్నారు.కారణం పిపిపి విధానం తీసుకురావడమే.ప్రజలకు ఆయన చెప్పేది..ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్ కాదని,పైసలు,పోలీసులు,పబ్లిసిటీ అని ఎద్దేవా చేశారు.ఇవి తప్ప రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు చేసింది ఏమీ లేదు అని తేల్చి చెప్పారు.ఆంధ్రప్రదేశ్ కు 15 ఏళ్లుగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా,దేశానికి మోడీ ప్రధానమంత్రిగా 11 ఏళ్లుగా చేసింది ఏమీ లేదన్నారు.దేశవ్యాప్తంగా ప్రజలందరూ నిరాశ నిస్పృహలతో సమస్యలు ఎదుర్కొంటున్నారని వాపోయారు.ఇవన్నీ పక్కనపెట్టి నిన్నటి కర్నూలు సభలో దేశానికి రాష్ట్రానికి మేము అన్నీ చేశామని గొప్పలు చెప్పుకోవడాన్ని,15 కోట్లు రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.

## దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక సంచలనం

**తేదేపా సీనియర్ నేత కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు**



**ఓజిలి,మేజర్ న్యూస్:** దేశ రాజకీయాల్లో 1983 ఒక సంచలనమని, ఒక ప్రాంతీయ పార్టీ పెట్టి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తెలియజేశారు.నాయుడుపేట పట్టణంలోని సీఎస్ తేజ సెంటర్ వద్ద ఏర్పాటు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో 1983 ఒక సంచలనమని, ఒక ప్రాంతీయ పార్టీ పెట్టి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. 1984లో జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం కూడా ఎప్పటికీ సజీవంగానే ఉంటుందన్నారు. టిడిపి ప్రభుత్వాలు తీసుకొచ్చిన పాలసీలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అమరావతిలో తెలుగు వైభవం పేరుతో ఎన్టిఆర్ స్మృతి వనం ఏర్పాటు చేస్తామని, ఎన్టిఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజం సాధిస్తామని చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ , మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో నియోజకవర్గం మండలాలు గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి శుభాకాంక్షలు - కమిషనర్ రమణారెడ్డి

**పలమనేరు మేజర్ న్యూస్:** ఏపీ అన్ ఏడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్( ఏపీయూఎస్ఎంఏ) వారి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు పలమనేరు పురపాలక సంఘం కార్యాల యం నందు పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రైన్ కోట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం ఏపీయూ ఎస్ఎంఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ... పలమనేరు పరిశు భ్రంగా ఉంచుటలో పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎనలేనిదని వారి కృషి వలనే పలమనేరు రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ అవార్డు సాధించగలిగినదని తెలిపారు. రాబోవు వర్షాకాలంలో రైన్ కోట్స్ అందించడం జరిగిం దన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడు తూ. ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు అసోసియేషన్ ల ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు ప్రోత్సాహకాలు అందించడం శుభ పరిణామము న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఆర్వో అనిల్ కుమార్, ఏపీ యు ఎస్ ఎం.ఏ ప్రెసిడెంట్ శ్రీనివాసులు నాయుడు, ఆదర్శ స్కూల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసాద్, వాణి విద్య ఆశ్రమం గిరిధరమూర్తి, సాయి మేధా స్కూల్ జగదీష్, శారదా స్కూల్ కృష్ణారెడ్డి, నేషనల్ పబ్లిక్ స్కూల్ ప్రమోద్, బృందావన్ స్కూల్ చంద్రశేఖర్, పురపాలక సిబ్బంది.సచివాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## టేలర్ హై స్కూల్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని టేలర్ హై స్కూల్ విద్యార్థులు అమోఘ ప్రతిభను






కనబరచడం పాఠశాల కీర్తి ప్రతిష్టలను పెంచిందంటూ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సుదర్శన్ తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఉత్తమ ప్రతిభను కనబరిచిన పాఠశాల విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కేంద్రంలోని పిసిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ సెమినార్ జరిగిందన్నారు. జాతీయ సైన్స్ మ్యూజియం, విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక విభాగం, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. సైన్స్ సెమినార్‌లో జిల్లా పరిధిలో పలు పాఠశాలల నుండి పాల్గొని వారి ప్రతిభను కనబరిచి నట్టు తెలిపారు. కాగా జిల్లాస్థాయిలో అనేక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల తరుపున పాల్గొన్న ఏకైక పాఠశాల కుప్పం టైలర్ హై స్కూల్ మాత్రమే కావడం తమ పాఠశాలకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు చిహ్నంగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. తమ విద్యార్థులు సాంకేతిక పరంగానే కాకుండా క్రీడా పరంగా కూడా ప్రత్యేక ప్రతిభను చాటుకోవడం జరిగిందన్నారు. శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో తమ పాఠశాల విద్యార్థి పాల్గొనడం ఇందుకు నిదర్శనం అన్నారు. తమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బర్కత్ జిల్లాస్థాయి క్రీడా పోటీలలో వాలీబాల్ విభాగంలో పోటీ పడడం జరిగిందన్నారు. అటు సైన్స్ సెమినార్ లో, ఇటు క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, వారి ప్రతిభకు మెరుగులు పట్టిన పాఠశాల అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన గంగమ్మ గుడి విద్యార్థులు

**ఎస్.ఆర్.పురం మేజర్‌న్యూస్:** మండలంలోని గంగమ్మగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



చదువుతున్న చాందిని, కీర్తన, కావ్య (తొమ్మిదవ తరగతి) విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడలో అండర్ 14 బాలికల విభాగంలో శుక్రవారం నగరి పిసిఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగినటువంటి డివిజన్ లెవెల్‌లో పాఠశాల విద్యార్థులు అత్యంత అద్భుతంగా ప్రదర్శించి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళావతి తెలిపారు. వీరందరూ జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు క్రీడపై ప్రత్యేక శిక్షణ ఇచ్చిన వ్యాయామ దర్శకుడు లోకనాదంను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, చంద్రశేఖర్ , బాబు, పద్మశ్రీ, సరోజమ్మ, జానకి దేవి, సత్య, అరుణకుమారి, ప్రసన్నకుమారి, మహేష్ పాల్గొన్నారు

## బలిజలు అంటే బలహీనులు కాదు... బలస్తులం

### కుప్పంలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి వేడుకలు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల 497 వ వర్ధంతి వేడుకలను శుక్రవారం బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బలిజలు అంటే బలహీనులు కాదని... బలస్తులమని, నియోజకవర్గ స్థాయిలో వందకు 90% బలిజలు తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం అన్నారు. బలిజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి కాలనీ ప్రక్కన కేటాయించిన 2.46 సెంట్లు భూమిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో..ప్రభుత్వ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచనలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో బలిజ కులస్తులందరూ భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీతోనే నడుస్తామని.. తెలుగుదేశం పార్టీలోనే బలిజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల పాలన దక్షిణ భారతదేశానికి ఆదర్శమని, పాలకులు ఆయనను అనుసరించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణదేవరాయల సేవలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ బలి సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించుటకు అధికారులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారుశుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో మే, 2025 నుండి 2378 పరిశ్రమలకు గాను 2314 అనుమతులు ఇచ్చామని మరో 58 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 33 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 5.49 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 12, విద్యుత్ సబ్సిడీ 8, వడ్డీ రాయితీ 10, సేల్స్ టాక్స్ రాయితీ 3, యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏ.పి.ఐ.ఐ.సి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏ.పి.ఐ.ఐ.సి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, రవాణా శాఖ అధికారి మురళి మోహన్, ఎల్.డి.ఏం రవి కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వయం ప్రతిపత్తిని వెనక్కి తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని పి.డి.ఎస్.ఓ



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం యూత్ హాస్టల్ జిల్లా మహాసభ బి స్రవంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య వక్తగా పి.డి.ఎస్.ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ హాజరై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఇటీవల ప్రతిపాదించిన లెర్నింగ్ ఔట్‌కమ్ బేస్డ్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ ముసాయిదా ఉన్నత విద్యా రంగంలో తీవ్ర ఆందోళనకు దారితీస్తోందన్నారు. ఇది విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిపై నేరుగా దాడి చేసే చర్య అన్నారు. ఏం బోధించాలి, ఎలా బోధించాలి, ఏ అంశాలపై పరిశోధన చేయాలి అన్నవి ఆయా యూనివర్సిటీల నిర్ణయం కావాలన్నారు. కానీ ఈ ముసాయిదా విద్యార్థులను పరిమిత వ్యవస్థలో బంధించి, విమర్శనాత్మక ఆలోచనను నశింపజేస్తోంద ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజా వైద్య విద్యను బలోపేతం చేయకుండా ప్రైవేట్ భాగస్వామ్య విధానాన్ని ప్రోత్సహించడం విద్యా వ్యతిరేక చర్యన్నారు. 17 కొత్త మెడికల్ కళాశాలల్లో 10ను పిపిపి మోడల్‌లో ఇవ్వడం పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వం పారదర్శకత లేకుండా కన్సల్టెన్సీల ద్వారా కళాశాలలను ప్రైవేటీకరించే కుట్రలు పన్నుతోంది. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించి, జీవో 107, 108లను రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు. ఎస్వీ యూనివర్సిటీ చెందిన డాక్టర్ గోవిందులు, ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మోహన్‌దాస్ ప్రసంగించారు. నూతన విద్యా విధానం ద్వారా విద్యను పూర్తిగా కార్పొరేట్ కు ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం, విద్యను ప్రైవేటీకరణ దిశగా నెట్టడం జరుగుతోంది. మరోవైపు నిరుద్యోగంతో యువత ఆత్మహత్యలు చేసుకుంటున్న ఈ సమయంలో విద్య, ఉపాధి, వైద్యం అందరికీ హక్కుగా లభించేలా పోరాటం తప్ప మరో మార్గం లేదు అని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా వి దేవేంద్ర, కార్యదర్శిగా ఆర్ ఆషను సభ్యులుగా స్రవంతి, బాలాజీ, పవన్, ఇమ్మాన్యుయేల్, అజయ్ పి.డి.ఎస్.ఓ జిల్లా కమిటీని ఎంపిక చేశారు. జిల్లా విద్యా రంగ సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు. అంతకుముందు 200 మంది విద్యార్థులతో ఎంఆర్ పల్లి నుంచి యూత్ హాస్టల్ వరకు ర్యాలీ చేపట్టారు.

## తెదేపా కార్యాలయంలో ముందస్తు దీపావళి వేడుకలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలను నిర్వహించారు. అమ్మవారికి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం,కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ ,కుప్పం మున్సిపల్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. పూజ కార్యక్రమం అనంతరం పార్టీ ఆఫీస్ స్టాఫ్‌కు దీపావళి కనుకలను అందించారు. చెడు ఎంత బలంగా ఉన్నా చివరికి మంచే గెలుస్తుంది అన్నదే విజయదశమి పండుగ సారాంశం అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అందరికీ ఎమ్మెల్సీ కంచల శ్రీకాంత్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడా డైరెక్టర్ రాజకుమార్ ,కుప్పం మున్సిపల్ కౌన్సిలర్ దాము, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జకీర్ అహ్మద్, శివ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

